



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 25 జనవరి 2026 పేజీలు 15




గడ్డం అనన్య(ఫైల్ ఫోటో)

## మున్సిపల్ బరిలో స్పీకర్ కూతురు గడ్డం అనన్య...!

- వికారాబాద్ మున్సిపల్ చైర్మెన్ పీఠం ఎస్సీ(మహిళ)కు రిజర్వ్ కావడంతో అనన్యను పోటీ చేయాలని కోరుతున్న పార్టీ శ్రేణులు
- తమ కుతూరు పోటీ చేస్తే మున్సిపల్‌లో 30 వార్డులు గెలవాలని పార్టీ నేతలకు స్పీకర్ హుకుం?
- స్పీకర్ కుతురూ గడ్డం అనన్య పోటీపై మున్సిపల్‌లో తీవ్ర చర్చ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 24)ః వికారాబాద్ మున్సిపల్ చైర్మెన్ పీఠం ఎస్సీ(మహిళ)కు రిజర్వ్వు కావడంతో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కుతూరు గడ్డం అనన్యను పోటీ చేయించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్ణయించి నట్లు తెలుస్తుంది.మున్సిపల్ చైర్మెన్ స్ధానానికి పోటీ చేసేందుకు మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ నుంచి బలమైన నేతలు ఎవరూ లేకపోవడంతో పార్టీ నాయకులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.అంతేకాకుండా స్పీకర్ కుమార్తె గడ్డం అనన్య పోటీ చేస్తే

మిగతా 3లో




# టికెట్ ప్లీజ్!

### టికెట్ల కోసం ఆశావహుల్లో తీవ్ర పోటీ

మున్సిపల్ న్నికల్లో బరిలో నిలిచేందుకు ప్రధాన పార్టీల్లో టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఆయా వార్డులు, చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణం విడుదలైనా ఎన్నికలు పకడ్బందిగా నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పక్షాలు మున్సిపల్ చైర్మన్ స్థానాలపై గురి పెట్టి పావులు కదుపుతున్నాయి. ప్రధాన పార్టీల టికెట్లను సొంతం చేసుకునేందుకు ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

### తలనొప్పిగా మారిన ఎంపిక వ్యవహారం

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 24) :రంగారెడ్డి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉండగా అందులో 126 వార్డులు ఉన్నాయి. ఈ వార్డులకు రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. చేవెళ్ల, శంకర్‌పల్లి, ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ స్థానాలను జనరల్‌కు కేటాయించగా, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. ఎస్టీ అభ్యర్థికి ఒక్కటి కూడా దక్కలేదు. ఆమనగల్లు మున్సిపాలిటీలో 7 వార్డులకు, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డులకు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 14, శంకర్‌పల్లి మున్సిపాలిటీలోని 7 వార్డులు మహిళలకు కేటాయించారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో మున్సిపాలిటీల్లో ఎన్నికల వేడి మొదలైంది. ఎక్కడ చూసినా.. ఏ నోట విన్న ఇదే విషయంపై చర్చ జరుగుతోంది. ఏ పార్టీలో నుంచి ఎవరు బరిలో ఉంటున్నారు? వారికి ఉన్న బలాబలాలేంటీ? గెలుస్తారా? లేదా? అనే విషయాలను మాట్లాడుకు ంటున్నారు. రిజర్వేషన్‌లలో అవకాశం

మిగతా 3లో



విశ్వగురు లక్ష్య సాధనలో

## యువతే కీలకం

- రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి బండి సంజయ్
- ఉద్యోగంతోనే కాదు ఉపాధి సృష్టితో దేశాభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి పిలుపు
- దేశ సేవతోనే వికసిత భారత్ 2047 సాధ్యం

5 లో



## మహిళ దారుణ హత్య...!

- గొంతు కోసి హత్యచేసిన దుండగులు
- అత్యాచారం చేసి హత్యచేశారనే అనుమానాలు
- పెద్దేముల్ మండలం రేగొండి అడవిలో ఘటన
- నిందితులకు త్వరలోనే పట్టుకుంటాం
- సీఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఎస్ఐ శంకర్ వెల్లడి

7 లో



## ఇండ్లు కూల్చలేదు.. అక్రమాలు చేయలేదు

- అవినీతికి దూరం-అభివృద్దే ధ్యేయం
- ప్రజా సేవకులకే పార్టీ టికెట్లు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 24): గత బీఆర్ఎస్ పార్టీ మాదిరిగా మున్సిపాలిటీలో జేసిబిలతో ఇండ్లు కూల్చలేదు, ఏలాంటి అక్రమాలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మిగతా 3లో

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు న్యాయపరంగానే సమాధానం చెప్తాం

- స్పీకర్ గతంలో మాట్లాడిన మాటాలపై వేల కోట్ల పరువు నష్టం దావా వేసింది ఉంది
- ఉడుత ఉపులకు,తాటకు చప్పుళ్లకు భయపడం
- అవినీతి భయపడుతుందనే డ్రైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- స్పీకర్ ఇచ్చిన లీగల్ నోటిసుపై మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్



మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 24)ః స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన లీగల్ నోటీస్‌పై న్యాయపరంగానే సమాధానం చెబుతామని మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.మెతుకు ఆనంద్ అన్నారు.శనివారం ఆయన తన నివాసంలో వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలానికి చెందిన పలు పార్టీల నాయకుల బీఆర్ఎస్ పార్టీ చేరికల కార్యక్ర మంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఇలా నోటీసులు ఇవ్వాలనుకుంటే తమ స్పీకర్‌కు చాలా నోటీసులు ఇచ్చేవారిమని,దీనిపై

మిగతా 3లో

# సూర్య కలం... సామాన్యుల గళం









గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 24) సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన గండిపేట్ మండల రాజకీయ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్య కలం సామా న్యుల గలమని వ్యాఖ్యానిం చారు. ప్రతి సామా న్యుడు ఎదుర్కొం టున్న సమస్యలను అక్షర రూపంలో చూపిస్తూ వారి సమస్యల పరిష్కారానికి సూర్య దినపత్రిక నిరంతరం శ్రమిస్తుందని పేర్కొన్నారు. ఎంతోమంది రాజకీయ నాయకుల కు భవిష్యత్తునిచ్చిందని అన్నారు. కిందిస్థాయి నాయకులకు అండగా ఉంటూ వారిని ఉన్నత శిఖరాలకు తోడ్పడిందన్నారు. తమలాంటి నాయకులకు నిరంతరం అండగా ఉంటూ తమ గళాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ శేఖర్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి, సంఘమిత్ర పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగీతం దశరథ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య మాత దేవాలయాన్ని ప్రారంభించిన సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్న్యూస్(జనవరి 24): మండంలోనికల్వకోల్ గ్రామ పంచాయతీ కె కె బస్తీ లో ఆరోగ్య మాత నూతన దేవాలయన్ని, వంద సంవత్సరాల గ్రామ ఆవిర్భావ మహోత్సవము కార్యక్రమాన్ని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ థామస్రెడ్డి, సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ్, బక్కని రవి, షో రెడ్డి,ఆరోగ్య రెడ్డి,రాజపు రెడ్డి,వార్డు సభ్యులు మహేందర్ ,మల్లేష్,శ్రీను ,కుమార్,శ్రీనివాస్ గౌడ్,శివ కుమార్,శేఖర్,భాను ప్రసాద్,యాదయ్య, మాజీ వార్డు సభ్యులు రమేష్,మల్లేష్ ,వెంకటేష్యాదవ్, అశోక్,రవి,రాజు, శంకరయ్య, భాస్కర్, ప్రవీణ్,రాఘవేందర్,శివ,మహేష్,అరవింద్,సింహాద్రి, పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 24) : మండలంలోని ఆరుట్ల గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా జిలమోని శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా నూకం లక్ష్మయ్య ముదిరాజ్, కోశాధికారిగా పొలమోని మారయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా గుడ్డిమల్ల రాజు ముదిరాజ్, దాసరమోని రమేష్ ముదిరాజ్, మరో ఆరు మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముదిరాజ్ జిల్లా కార్పోరేషన్ ఇంచార్జ్ తలారి సతీష్ చంద్ర ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కావలి వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ల ఐక్యత కోసం కలికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు సంఘం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నియోజకవర్గ నాయకులు దాసరమోని నగేష్ ముదిరాజ్, పిడుగు నర్సింహ ముదిరాజ్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్, మత్స్య శాఖ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం : మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి

### –బీఆర్ఎస్లో చేరిన దూత మల్లేష్, అనుచరులు





చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 24) ః చేవెళ్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఊరెళ్ల వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూత మల్లేష్ ఆధ్వర్యంలో ఆయన అనుచరులు 100మంది మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి.కార్తీక్రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.... రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. బంగారు తెలంగాణ సాధించిన కేసీఆర్పై ప్రజల్లో మంచి నమ్మకం ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవడం ఖాయమన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరిన దూత మల్లేష్ మాట్లాడుతూ.... మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. 1వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ఊరడి నర్సింలు, రమేష్, నాయకులు బ్యాగరి నర్సింలు, చాకలి కృష్ణ, ఊరడి రాంప్రసాద్, చందు, మాధవ్రెడ్డి, సునిగంటి విఠలయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో విధ్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్లు పంపిణీ



తలకొండపల్లి, మేజర్న్యూస్ (జనవరి 24) : మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీ, ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విధ్యార్థులకు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు సహకారంతో శనివారం విధ్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్లు గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, ఎఎంసీ మాజీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్రెడ్డి, వార్డు సభ్యులు శివుడు, విష్ణు, మల్లయ్య, శేఖర్, లావణ్య చంద్రకుమార్, కృష్ణ, మల్లయ్య, మల్లారెడ్డి, వెంకటయ్య, యాదయ్య, నరేష్రెడ్డి, కరునాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోలీపూర్లో అంతర్జాతీయ విద్యా దినోత్సవం..

### విద్యార్థులకు గిరిజన కళాశాల అధ్యాపకుల అవగాహణ...




ఫరూఖ్నగర్, మేజర్న్యూస్( జనవరి 24):అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోలీపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గిరిజన గురుకుల డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు ఆర్థిక శాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతంర విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ చ దువుకోవాలని, చదువుతో అభివృద్ధి సాధ్యమని క్రమ శిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను చేరాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి గ్రామంలో అక్షరాస్యతపై సర్వే నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలే సూచనలతో గ్రామంలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సయ్యద్ ముంతాజ్, ప్రహర్ష, అఫ్రోజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అఫ్రోజ్ జహన్, రాజేశ్వరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సత్య తదితరులు పాల్గొన్నారు.

## జాగో భాగ్యనగర్ ? చలో బాలాపూర్ కార్యక్రమంలో పాల్గొన్న శేఖర్ ముదిరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 24)బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా అక్రమ ముస్లిం వలసదారులను అరెస్టు చేసి దేశం నుంచి తిప్పి పంపాలని డిమాండ్ చేస్తూ బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'ధర్మ రక్షణ సభ' కార్యక్రమంలోకిస్మత్పుర డివిజన్ నుంచి బిజెపి నాయకులు, కార్యకర్తలు, హిందూ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిస్మత్పుర మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్, డివిజన్ బిజెపి సీనియర్ భీమార్జున్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , దశరథ్ , బాలరాజు , ప్రవీణ్ గౌడ్, యాదగిరి, పవన్ సాయి , ప్రేమ్, లక్ష్మణ్ ముదిరాజ్, సందీప్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ అడ్మిషన్ల కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ అడ్మిషన్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఎం.ఏ. ఖదీర్ అహ్మద్ , అశు బాబు, ఇమ్రాన్, మహబూబ్ మౌలిసాహెబ్, షకీల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఏ. ఖదీర్ అహ్మద్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు.

సూర్య
www.suryaa.com



# స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు న్యాయపరంగానే సమాధానం చెప్తాం

*మొదటిపేజీ తరువాయి...*

తర్వాత విపులంగా మాట్లాడేది ఉందని పేర్కొన్నారు.తను ఎప్పుడు స్పంధించాలో అప్పుడు స్పంధిస్తానని తెలిపారు.స్పీకర్‌పై కూడా వేల కోట్లకు పరువు న ష్టం దావా వేసేది ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉడుత ఉపులకు,ఈ తాటకు చప్పుళ్లకు భయపడేవారు ఎవరూ లేరని అన్నారు.వారు చేసిన అవినీతిని తను భయటపెడుతుంటే డ్రైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.ఎన్ని కుట్రలు చే సిన మీరు చేసిన అవినీతిని నియోజకవర్గంలో,జిల్లాలో,రాష్ట్రంలో బయటపెట్టే బాధ్యత తమదేనన్నారు.ఇంతకు రెండింతలు స్పంధిస్తామన్నారు.గతంలో తనను,కేసీఆర్,కేటీఆర్‌ల ఏమన్నాడో,స్పీకర్ అయ్యాక కూడా ఎన్నో మాటాలు అన్నాడు అన్ని వెలికి తీస్తామన్నారు. ఇప్పుడు కూడా మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల రిజర్వేషన్లు అతలాకుతలం చేశాడని ఆరోపించారు.ఒకిరిద్దరి కోసం రిజర్వేషన్లు ఇలా చేయడం వల్ల చాలా మంది సీనియర్ నాయకులు ఎక్కడ పోటీ చేయాలో అర్ధం కాక తలలు పట్టుకుంటున్నారని అన్నారు.వికారాబాద్ పట్టణ నాయకులు రిజర్వేషన్లు ఎలా తయారయ్యాయో ఆలోచించాలని సూచించారు.అందరికి అవకాశలు ఇవ్వాలని తను కోరానే తప్ప,క్లారిటీ ఇవ్వలని కోరనే తప్ప అది చెప్పకుండా 10 కోట్లకు పరువు నష్టం దావా చేశారని,తను 10 కోట్లు కట్టాలంటా వికారాబాద్ ప్రజలు ఆలోచించాలని కోరారు.రాబోయే చాలా లీలలు భయటకు తీసేది ఉందని,ఆధారాలతో అంతా ప్రూ చేస్తామని ఆయన అన్నారు.

# ఇండ్లు కూల్చలేదు.. అక్రమాలు చేయలేదు

*మొదటిపేజీ తరువాయి...*

రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఈడెన్‌ప్లాజా ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్ల పాలనకు కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు వ్యత్యాసం ఎంత ఉందో ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. రెండేళ్లలో రూ.1350 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చి షాద్‌నగర్ నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నామన్నారు. గత పాలనలో పాత జాతీయరహదారిపై తాను ప్రతిపక్షనాయకుడిగా ఉండి వరినాట్లు వేసిన ఘటనను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. నేడు పాత జాతీయ రహదారిని చూస్తే అభివృద్ధి ఎలా జరిగిందో తెలుస్తుందన్నారు. మొదటి విడతగా మున్సిపాలిటీలో రూ.88 కోట్లు, రెండవ విడత రూ.18 కోట్లు, మూడవ ద ఫాలో 25 కోట్ల నిధులతో అభివృద్ధి జరుగుతుందన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేసిన వారికే కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కుతుందన్నారు. టికెట్ల ఎంపికలో తన ప్రమేయం ఏమీ ఉండ బోదని, అన్ని వార్డుల్లో కమిటీలు వేశామన్నారు. అంతేకాక ఇప్పటికే పార్టీ సర్వే జరిగిందని వాటి ఆధారంగా మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిపి, జెడ్పిటిసిలు, నాయకుల అందరి అభిప్రాయాల మేరకు గెలుపుగుర్రాలకు టికెట్‌లను అందించడం జరుగుతుందన్నారు. టికెట్‌లు రాని వారు నిరాశ చెంది బాధపడవద్దని, వారికి పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు దక్కుతాయన్నారు.

**కాంగ్రెస్‌ను దీవించండి.. మున్సిపల్‌లో పట్టం కట్టండి – మాజీ ఎమ్మెల్యే**

కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి పట్టం కట్టాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. షాద్‌నగర్ అభివృద్ధికి ప్రభుత్వం ఎన్ని కోట్ల నిధులైనా ఇవ్వడానికి సిద్దంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నాము కాబట్టి అభివృద్ధి చకా చకా జరిగిపోతుందని, మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కేవలం ఒక్క పిలుపు ఇస్తే గ్రామాల నుండి వేల సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పట్టణానికి తరలివచ్చారని, కాంగ్రెస్ సుభిక్ష పాలనకు ఇదే నిదర్శనమన్నారు. ఏడాదిలోపు అనుకున్న లక్ష్యం సాదించి అభివృద్ధి సాదిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే షాద్‌నగర్ ముఖ్యకూడలి విస్తీర్ణ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే ముఖ్య కూడలి నుండి పరిగి రోడ్డు ఆరు లేన్ల విస్తరణ పనులకు ఆరు కోట్ల రూపాయలతో పునాది పడిందన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డి, విశాల శ్రావణ్ రెడ్డి, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, అగ్గనూరి విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, కృష్టారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, సర్వర్ పాషా, దామోదర్ రెడ్డి, గంద్రాతి బాల్‌రాజ్ గౌడ్, జంగ నర్సింహ్మా యాదవ్‌చ అగ్గనూరి భస్వం, రఘు నాయక్, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్, నల్లమోని శ్రీధర్, మనీష్, జితేందర్ రెడ్డి, అందె మోహన్, దిలీప్, నాగరాజు, శ్రావణి, జమృద్ ఖాన్, వర్ష, ముబారక్, సయ్యద్ ఖదీర్, జాంగారి రవి, సర్పంచుల సంఘం జిల్లా అద్యక్షులు కొమ్ము కృష్ణ, రాయికల్ శ్రీను, లింగారెడ్డి గూడ గ్రామ ఉప సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ ప్లీజ్

*మొదటిపేజీ తరువాయి...*

కోల్పోయిన నాయకులు చాలా మంది సైలెంట్ అవ్వగా, రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన వారు ఇప్పటికే గల్లీల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్ల మద్దతు కోరుతున్నారు.

**అధికార పార్టీలో టికెట్ల గోల..!**

అధికార కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల టికెట్ల గోల ఎక్కువగా కనిపిస్తుంది. ఒక్కో వార్డు కౌన్సిలర్ స్థానానికి ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతున్నారు. ఈ వ్యవహారం ఆయా పార్టీలో కొంత గందరగోళానికి దారి తీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎలాగైనా తాము బరిలో ఉంటామని, అవసరమైతే స్వతంత్రంగానైనా పోటీ చేయాలని యోచనలో ఆశావహులు ఉన్నారు. దీంతో ఈ పార్టీలకు రెబల్స్ బెడద పొంచి ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు విభేదాలు ఎక్కువగా ఉన్న వార్డులో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది.

**చేవెళ్ల మున్సిపల్‌లో పోటా పోటీ**

చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావి స్తున్న ఆశావహులు టికెట్ల కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అశావహులు ముఖ్య నేతల చుట్టూ తిరుగుతున్నారు. టికెట్ తనకు ఇప్పించాలని అభ్యర్థిస్తున్నారు. పార్టీ కోసం పనిచేసిన సేవలను గుర్తు చేస్తున్నారు. పార్టీ టికెట్ వస్తే గెలుపు సులబమంతుందని భావిస్తున్న ఆశావహులు ఎలాగైనా టికెట్ సాధించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఈ పరిస్థితి అధికంగా కనిపిస్తోంది. ఒక్కో వార్డు నుంచి ఇద్దరు చొప్పున అభ్యర్థులు టికెట్లు ఆశిస్తున్నారు. వివిధ పార్టీల నుంచి వార్డుల వారిగా కౌన్సిలర్ పదవి కోసం టికెట్ ఆశిస్తున్న అశావహులు వివరాలిలా ఉన్నాయి.

1.వ వార్డు– ఊరెళ్ల (బీసీ–జనరల్) : మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి ఇంకా అభ్యర్థి ఎవరనే విషయం తేలాల్సి ఉంది. బీజేపీ పార్టీ నుంచి శ్రీనివాస్ పోటీలో ఉండనున్నారు.

2.వ వార్డు–ఊరెళ్ల (ఎస్సీ–మహిళ) : కాంగ్రెస్ పార్టీ నుంచి ఆర్టీసీ కండక్టర్ గుట్టల రాజేందర్ తన భార్య జ్యోతి ఎన్నికల బరిలో నిలపాలనుకుంటున్నాడు. ఇప్పటికే టికెట్ కోసం గట్టి ప్రయతమే చేస్తున్నాడు. బీఆర్ఎస్ పార్టీ నుంచి తెలంగాణ ఉద్యమ నేత బీఆర్ఎస్ నాయకుడు డీఎం చందు తన భార్య సువర్ణను ఎన్నికల బరిలో నిలిపేందుకు పావులు కదుపుతున్నాడు. బీజేపీ పార్టీ నుంచి బాయికాడి యాదయ్య తన భర్య లలితను బరిలో దింపాలనే అలోచనలో ఉన్నారు.

3.వార్డు–ఎర్రవల్లి (బీసీ–మహిళ) : కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎంపీటీసీ ఎదెరి చెంద్రయ్య భార్యను బరిలో దింపాలనుకుంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి బస్తేపూర్ శ్రీశైలం తన భార్యను ఎన్నికల బరిలో ఉంచనున్నారు. బీజేపీపీ నుంచి కరికె సత్యం తన సతీమణిని బరిలో దింపే ఆలోచనలో ఉన్నారు.

4.వార్డు–మల్కాపూర్ (జనరల్–మహిళ) : కాంగ్రెస్ పార్టీ నుంచి బక్కారెడ్డి యాదిరెడ్డి తన భార్యను ఎన్నికలో బరిలో నిలపాలనుకుంటున్నాడు. బీఆర్ఎస్ పార్టీనుంచి శివారెడ్డి తన భార్యను బరిలో ఉంచనున్నారు. బీజేపీ నుంచి ఇంద్రసేనా రెడ్డి తన భార్యను బరిలో దింపనున్నారు.

5.వార్డు, పల్గుట్ట (జనరల్) : కాంగ్రెస్ పార్టీ నుంచి రాంరెడ్డి బరిలో ఉండనున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి శ్రీనివాస్‌రెడ్డి బరిలో ఉండనున్నారు. బీజేపీ నుంచి వెంకట రాంరెడ్డి బరిలో ఉండనున్నారు.

6.వ వార్డు–కందవాడ (జనరల్–మహిళ) : కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. టికెట్ తమకే వస్తుందనే నమ్మకంలో ఉన్నారు. మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తన భార్యను ఎన్నికల్లో పోటీలో నిలపాలని నిర్ణయించారు. అలాగే ఇదే వార్డు నుంచి మల్‌రెడ్డి తన భార్యను పోటీ చేయాలని నిర్ణయించారు. బీఆర్ఎస్ నుంచి కావాలి రవీందర్ బరిలో ఉండనున్నారు. బీజేపీ నుంచి ఇద్దరు అభ్యర్థులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. వీరిలో బాల్‌రెడ్డి, కృష్ణగౌడ్ వారి సతీమణులను రంగంలోని దింపాలనే ఆలోచనతో టికెట్‌ను ఆశిస్తున్నారు. సీపీఐ నుంచి వడ్ల బ్రమరాంబను పోటీలో ఉండనున్నారు.

7.వ వార్డు–మల్లారెడ్డిగూడ (జనరల్–మహిళ) : కాంగ్రెస్ పార్టీ నుంచి మాధవరెడ్డి తన భార్యకు టికెట్ ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాడు. బీఆర్ఎస్ నుంచి కుర్వ మల్లేష్ బరిలో ఉండనున్నారు. బీజేపీ నుంచి ఇద్దరు అభ్యర్థులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. రాంచంద్రయ్య, మహేందర్‌రెడ్డి వారి సతీమణులను పోటీలో దింపేందుకు టికెట్ ఆశిస్తున్నారు. సీపీఐ నుంచి మల్గారి సత్తిరెడ్డి తన భార్యను పోటీలో దింపేందుకు పావులు కదుపుతున్నారు.

8.వ వార్డు–పామెన (జనరల్) : మాజీ సర్పంచ్ దవాల్‌గారి గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి చాకలిగూడెపు పాండు బరిలో ఉండనున్నారు. బీజేపీ పార్టీ నుంచి తెలుగు రాజు బరిలో ఉండనున్నారు. బీజేపీ నుంచి అభ్యర్థి రవి పోటీ పడనున్నారు.

9.వ వార్డు–దామరగిద్ద (ఎస్సీ–జనరల్) : ఈ వార్డు నుంచి పోటీ ఎక్కువగా ఉంది. తాళ్లపల్లి నర్సింహులు, బేగరి సంజీవ, మాల వెంకటయ్య, విలేకరి యాదయ్య, ఖానాపురం ఎల్లి, బోడ సామెల్ పోటీ పడుతున్నారు. తమకు పార్టీ టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. బీఆర్ఎస్ నుంచి అనీల్‌కుమార్‌ను బరిలో ఉండనున్నారు. బీజేపీ నుంచి అభ్యర్థి చంద్రయ్య పోటీ పడుతున్నాడు.

10.వ వార్డు–రామన్నగూడ (బీసీ) : మాజీ సర్పంచ్ లావణ్య శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీనుంచి పెద్దోళ్ల గోపాల్ బరిలో ఉంటున్నాడు. అలాగే బీజేపీ నుంచి మాజీ జడ్పీటీసీ పర్మన్న కుమారుడు దయాకర్ పోటీలో ఉన్నాడు. ఇప్పటికే ఈ వార్డులో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

11.వ వార్డు–ఇబ్రహీంపల్లి (జనరల్) : కాంగ్రెస్ పార్టీ యువ నేత పైండ్ల మధుసూధన్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నాడు.బీఆర్ఎస్ నుంచి జాహెద్ బరిలో ఉంటున్నాడు. బీజేపీ నుంచి మహేందర్ బరిలో ఉంటున్నారు.

12.వ వార్డు–చేవెళ్ల (జనరల్–మహిళ) : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం వెదకుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా మిట్ల వెంకట రంగారెడ్డి తన భార్య లలితారెడ్డిని బరిలో దింపుతున్నారు. ఇటీవలే బీజేపీలో చేరిన వీరు బీఆర్ఎస్‌లోకి చేరారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి తన భార్యను, చంద్రశేఖర్ తన భార్యను ఎన్నికల బరిలో దింపే ప్రయత్నం చేస్తున్నారు. సీపీఐ నుంచి పార్టీ సీనియర్ నేత మగ్బుల్ రంగంలో ఉండనున్నారు.

13.వ వార్డు–కేసారం (బీసీ) : ఈ వార్డు నుంచి కాంగ్రెస్‌లో ఇద్దరు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. రామగౌడ్‌తో పాటు మాజీ సర్పంచ్ రమేష్‌గౌడ్ పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ నుంచి చాకలి ప్రశాంత్, విజయ్ ఇద్దరు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. బీజేపీ నుంచి కె.మహేందర్ పోటీలో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు. సీపీఐ నుంచి డాక్టర్ శైరీలు తన భార్య అరుణ, మరో వ్యక్తి మంజుల పోటీ పడుతున్నారు.

14.వ వార్డు–చేవెళ్ల (ఎస్సీ–జనరల్) : ఈ వార్డులో టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు సంఖ్య ఎక్కువగా ఉంది. ముగ్గురు అభ్యర్థులు టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. పొట్ట ప్రశాంత్, మద్దెల శ్రీను, పొట్ట దయాకర్ టికెట్ కోసం ఎవరికి వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి తల్లారి యాదయ్య ఎన్నికల బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి దుర్గ ప్రసాద్ బరిలో ఉంటున్నారు. సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొజ్జంకి రామస్వామి బరిలో ఉండేందుకు కసరత్తు చేస్తున్నారు.

15.వ వార్డు–చేవెళ్ల (జనరల్–మహిళ) : ఈ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీలో బండారు శైలజ ఆగిరెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి నత్తి కృష్ణారెడ్డి తన భార్యను బరిలో నిలపాలనుకుంటున్నారు. బీజేపీ నుంచి పాండు రంగారెడ్డి తన భార్యను పోటీలో ఉంచనున్నారు.

16.వ వార్డు–చేవెళ్ల (జనరల్–మహిళ) : కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థి దేవర సమతా వెంకట్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇదే వార్డులో తనకు టికెట్ ఇవ్వాలని మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీ కృష్ణారెడ్డి కోరుతున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి తన భార్య స్వాతిని బరిలో దింపేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. టికెట్ తనకు వస్తుందన్న నమ్మకం ఉందంటున్నాడు. ఈ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కోసం అన్వేసిస్తున్నారు. బీజేపీ నుంచి అత్తెల్లి అనంతరెడ్డి తన భార్యను, చంద్రశేఖర్‌రెడ్డి తన భార్యను బరిలో దింపాలనుకుంటున్నారు.

17.వ వార్డు–చేవెళ్ల (ఎస్టీ–జనరల్) : ఈ వార్డులో ఇద్దరు అభ్యర్థులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. రేషన్ డీలర్ ఎరుకల వెంకటేష్‌తో పాటు క్రిష్ణ నాయక్ పోటీ పడుతున్నారు. ఈ వార్డులో అభ్యర్తి కోసం బీఆర్ఎస్ పార్టీ అన్వేషన కొనసాగిస్తుంది. బీజేపీ నుంచి ఇద్దరు అభ్యర్థులు పార్టీ టికెట్‌ను ఆశిస్తున్నారు. లక్ష్మణ్‌తో పాటు యాదయ్య తమకు టికెట ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. సీపీఐ నుంచి ఎలక్ట్రికల్ క్రిష్ణ తన భార్యను రంగంలో దింపేందుకు సిద్ధంగా ఉన్నారు.

18.వ వార్డు–చేవెళ్ల (బీసీ–మహిళ) : మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ తన కోడలు మంగలి కళ్యాణి యాదగిరి ఎన్నికల బరిలో ఉన్నారు. ఇప్పటికే ఈ వార్డులో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ వార్డులో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. బీసీ నేత దండు సత్యం తన భార్యంను రంగంలో దింపేందుకు పావులు కదుపుతుండగా... సీనియర్ పాత్రికేయుడు చాకలి రాజేష్ తన భార్య మంగను బరిలో దింపేలా అడుగు ముందుకు వేశారు. ఇప్పటికే పార్టీ అధినేతను టికెట్ కోసం కలిసినట్లు సమాచారం. బీజేపీ నుంచి తెలుగు శ్రీనివాస్ బరిలో ఉండనున్నారు. సీపీఐ నుంచి వడ్ల మంజుల పోటీలో ఉండనున్నారు.

# మున్సిపల్ బరిలో స్పీకర్ కూతురు గడ్డం అనన్య...!

*మొదటిపేజీ తరువాయి...*

తమ గెలుపు కూడా సులువుగా ఉంటుందని పలు వార్డుల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కూడా భావిస్తున్నారు.మున్సిపల్ చైర్మెన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి గడ్డం అనన్య పోటీ చేస్తారనే చర్చ ఇప్పటికే వికారాబాద్ మున్సిపల్‌లో దావనంలా వ్యాపించింది.ఏ వార్డులో చూసిన అనన్య పేరుపైనే చర్చ జరుగుతుంది.వికారాబాద్ మున్సిపల్‌లోని పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు కూడా ఈ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మెన్ అభ్యర్థిగా మీ కుతూరు గడ్డం అనన్య పోటీ చేయించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు తెలిపినట్లు సమాచారం.ఇందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ తమ కుతూరు గడ్డం అనన్య మున్సిపల్ చైర్మెన్ అభ్యర్థిగా పోటీ చేస్తే వికారాబాద్ మున్సిపల్‌లోని 30 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలవాలని హుకుం జారీ చేసినట్లు విస్వసనీయ సమాచారం.మరి పోటీ చేసేందుకు గడ్డం అనన్య సముఖంగా ఉన్నారా..?లేక విముఖంగా ఉన్నారా..? తెలియాల్సి ఉంది.పోటీ చేయాలని తనకు ఇష్టం లేకున్న తన తండ్రి ఆదేశాల మేరకు పోటీ చేస్తారా...?లేదా..?అనే చర్చ కూడా జోరుగా సాగుతుంది.మున్సిపల్ ఎన్నికల్లో స్పీకర్ కుతూరు పోటీ చేస్తారనే చర్చ జరుగుతుండటంతో పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తల్లో ఉత్సహం నెలకొంది.ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల్లో గడ్డం అనన్య పోటీ చేసి గెలిచి చైర్మెన్ పీఠంపై కూర్చోవాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు.

**DOCUMENT MISSING**

I, VATTIPALLY MADHAVI, W/o. VATTIPALLY ANJAIAH, aged 43 years, R/o H.No. 1-94, Aushapur Vill, Ghatkesar Mandal/Municipality, Medchal-Malkajgiri District, Telangana, have lost the following original document bearing Nos:.Gift Deed No.4273/2020, registered at SRO Ghatkesar, while travelling by bike from Ghatkesar to Aushapur Village along with the Original Gift Deed, if found please contact:

**Cell: 70323 73290**

# షాద్‌నగర్‌లో కాంగ్రెస్ భారీ ర్యాలీ

## అడుగడుగునా జన నీరాజనం









షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 24) : కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆద్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ముందుగా స్థానిక చౌడమ్మ గుట్ట ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి కార్యకర్తలతో కలసి పట్టణ ముఖ్య కూడలి మీదుగా రైల్వే స్టేషన్, పటేల్ రోడ్ వీదుల గుండా ఫరూఖ్‌నగర్ ఇలా 28 వార్డులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించే సమయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు ప్రజలతో , చిరు వ్యాపారులతో మమైకమైన దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# సబితమ్మతోనే అభివృద్ధి

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 24): మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్ పరిధిలోని అద్నాన్ కాలనీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అద్నాన్ కాలనీకి చెందిన 40మంది నాయకులు, కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అద్నాన్ కాలనీ, సాదత్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సబిత ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి తప్ప, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సమస్యల సుడిగుండంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మోసపోయి కాంగ్రెస్ కు ఓటు వేశామని, మరల అలాంటి తప్పిదం చేయమని సబితమ్మకు హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన నాయకులతో సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. కాలనీలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని, పార్టీలో చేరిన అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, నాయకులు సయీద్ పటేల్, సయ్యద్ ఇద్రీస్, నాగేష్ ముదిరాజ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, మతిన్ పటేల్, మారుతి, సిద్దు, సయ్యద్ జి షాన్, జహంగీర్, జల్ పల్లి సోషల్ మీడియా ఇన్ఛార్జ సయ్యద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఖరీదైన కంటివైద్యాన్ని అందించడం అభినంధణీయం

- ఆర్కపల్లిలో నర్సంపల్లికి చెందిన తుమ్మేటి బాల్‌రెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం
- ముఖ్యఅతిధిగా హాజరైె సర్పంచ్, వివిధ శాఖల అధికారులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి
- విదేశాల్లో స్థిరపడ్డప్పటికి సొంత ప్రాంత ప్రజల మేలుకు తోడ్పాటునిస్తున్న బాల్‌రెడ్డి కుటుంబీకులను అభినందించిన సుంకిరెడ్డి






మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 24): విదేశాల్లో స్థిరపడ్డప్పటికి పుట్టిపెరిగిన సొంత ప్రాంతంలో కంటిచూపు, శుక్లాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు దక్షిణ భారతదేశంలోనే పేరుగాంచిన శంకరా నేత్రాలయ వారిచే ఖరీదైన కంటివైద్యాన్ని ఉచితంగా అందించడానికి ముందుకు వచ్చిన నర్సంపల్లి గ్రామానికి చెందిన తుమ్మేటి బాల్‌రెడ్డి కుటుంబీకులు అభినంధణీయులని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శంకరానేత్రాలయ వారిచే కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లుతో పాటు మాడ్గుల మండలంలో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 4 ఉచిత కంటివైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మంది పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు, కంటి అద్దాల పంపిణీచేయడమే కాకుండ కంటి శుక్లాల సమస్యతో బాదపడుతున్నవారికి ఉచితంగా శుక్లాల ఆపరేషన్లు పూర్తిచేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ మేరకు మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన తుమ్మేటి బాల్‌రెడ్డి కుటుంబసభ్యుల సహకారంతో శంకరా నేత్రాలయ వారిచే ఆర్కపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరానికి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై గ్రామ సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, తహసీల్దార్ వినయ్‌సాగర్, మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్, సి.ఐ వేణుగోపాల్, ఎస్.ఐ నాగరాజు, ఉపసర్పంచ్ తోలు రవీందర్, పంచాయతి పాలకవర్గసభ్యులు, క్యాంపు నిర్వాహకులతో కలిసి ఉచిత కంటివైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీర అవయవాల్లో గుండెతో పాటు కళ్ళు అత్యంత ప్రధానమైనవని, కంటిచూపు లోపిస్తే జీవితం అంధకారమవుతుందని, కండ్లను పరిరక్షించుకునేలా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నర్సంపల్లి కి చెందిన తుమ్మేటి బాల్‌రెడ్డి కుటుంబీకులు తమ స్వగ్రామంతో పాటు సమీప గ్రామాలు, తాండాలలో కంటి శుక్లాల సమస్యలతో అవస్థలు పడుతూ ఆర్థిక సమస్యలతో ఆపరేషన్లకు నోచుకోని నిరుపేదలకు మేలు చేయాలన్న తలంపుతో ఆర్కపల్లిలో ఉచిత కంటివైద్య శిబిరం ఏర్పాటుచేయడం అభినంధణీయమన్నారు. ఈనెలాఖరు వరకు కొనసాగే ఉచిత కంటివైద్య శిబిరాన్ని కంటి శుక్లాల సమస్యతో పాటు కంటి చూపు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని సుంకిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మేటి బాల్‌రెడ్డి కుటుంబీకులు డాక్టర్ తుమ్మేటి బాల్‌రెడ్డి భారతి, ఆర్కపల్లి ఉపసర్పంచ్ తోలు రవీందర్, నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమానాయక్, శిబిరం కోఆర్డినేటర్లు నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, జైపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు, ఆర్కపల్లి పాలకవర్గసభ్యులు పాల్గొన్నారు.

# బాలికలను రక్షిద్దాం -చదివిద్దాం




మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 24): బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దామని సిడిపివో శాంతిశ్రీ అన్నారు. శనివారం శంషాబాద్ జోను రావిరాలలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి శ్రీ మాట్లాడుతూ..సమాజంలో బాలికల సంరక్షణ ,హక్కులు ,ఆరోగ్యం, విద్య ,సామాజిక ,ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్న చూపు చూస్తున్నారని కడుపులో బిడ్డ ఆడపిల్లని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారని వాటిని నిర్మూలించి ఆడపిల్ల పై దృష్టి సారించి వారిని బ్రతకనిద్దాం, ఎదుగనిద్దాం ,చదివిద్దామని తెలిపారు. .ఆడపిల్లలు తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా ప్రవర్తించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఒక లక్ష పెట్టుకొని దాని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. బాల్యవివాహాల చట్టరీత్య నేరమని ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరి ప్రియ,సూపర్వైజర్ విద్యావతి,స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ,అనురాధ, కవిత, విజయ ,దేవమ్మ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వ లేబర్‌కోర్టులతో కార్మికుల హక్కులను కాలరాస్తుంది

- సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్
- నేదునూరు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా బర్కం చెన్నయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 24): కేంద్రంలో బీజేపీ పార్టీ నాలుగు లేబర్ కోర్టులను తీసుకవచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ అన్నారు.సీఐటీయు అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం నేదునూరు గ్రామ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వాలని,హెల్త్ ఇన్సూరెన్స్,వయసు పైబడిన కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికుల వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోర్టులు తీసుకవచ్చి కార్మికుల పొట్టగొడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జాతీయ సమ్మెలో కార్మిక,కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బర్కం చెన్నయ్య,ఉపాధ్యక్షులుగా రాజు నాయక్,ప్రధాన కార్యదర్శి గడిగే రాములు గౌడ్, సహాయకార్యదర్శి మాల్దేవ్ సాంబయ్య, కోశాధికారి మిద్దె నర్సింహలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షులు సత్తయ్య, సీఐటీయు మండల నాయకులు రాయికంటి శేఖర్,రంగని జంగయ్య, నీరటి స్వామి, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎమ్ఆర్ఎఫ్ నిధులు ఎంతగానో మేలు చేకూరుతున్నాయి

- రాజకీయాలకు అతీతంగా అందరికీ అండ
- ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**తాండూరు, మేజర్ న్యూస్(జనవరి 24):** పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతగానో మేలు చేకూరుతున్నాయి అని,రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తున్నట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.అస్పత్రుల్లో చేరిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన పేర్కొన్నారు. తాండూరు టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు తాండూరు నియోజకవర్గంలోని తాండూరు,పెద్దేముల్, యాలల, బషీరాబాద్, కోట్ పల్లీ మండలాలకు చెందిన దాదాపుగా రెండు వందల మంది లబ్ధిదారులకు డెబ్బై ఐదు లక్షల విలువ గల చెక్ లను ఎమ్మెల్యే బుయ్యని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది అని అన్నారు.పెద్దపెద్ద అస్పత్రుల్లో చికిత్సలు చేసుకున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు దారాసింగ్, పార్టీ సీనియర్ నేతలు రవి గౌడ్,అబ్దుల్ రాహుఫ్,సురేందర్ రెడ్డి,అంజయ్య, లొంకా నర్సిములు,అభిబ్ లాల, మైపాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి సహకరించాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతిరెడ్డి



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 24):** కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు విస్తరణలో ఇళ్లు, ఇతర నిర్మాణాలను కోల్పోతున్న బాధితులకు శనివారం స్థానిక కడా కార్యాలయంలో ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి రూ.2.84 కోట్ల నష్టపరిహారం చెక్కులు అందించారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇప్పటికే రూ.400 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదే విధంగా రైతులకు సబ్సీడిపై పనిముట్లను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో యాంత్రీకరణ కీలకమని, రైతులు ప్రభుత్వ సబ్సీడి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కే.శివకుమార్‌గుప్త, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం, కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏఈవోలు దేవేందర్, రాజురాథోడ్, శ్రీపతిరెడ్డి, ఐజాక్ హెరాల్డ్, టీపీసీసీ సభ్యుడు మొహ్మద్ యూసుఫ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆనంద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నయీమ్, మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వగురు లక్ష్య సాధనలో యువతే కీలకం

- రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి బండి సంజయ్
- ఉద్యోగంతోనే కాదు ఉపాధి సృష్టితో దేశాభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి పిలుపు
- దేశ సేవతోనే వికసిత భారత్ 2047 సాధ్యం








**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 24):** విశ్వగురు స్థానంలో భారతదేశాన్ని నిలపాలనేదే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని భారత ప్రభుత్వ హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని హకీంపేట్‌లో గల నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీలో నిర్వహించిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొని కొత్తగా నియమితులైన యువతకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎస్ఎ డైరెక్టర్ డి.పి. పరిహార్, డిప్యూటీ డైరెక్టర్ అనీల్ దాము లతో కలిసి సహాయ మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ...ఈ వేదిక యువతకు భరోసానిచ్చే వేదికగా నిలుస్తోందని, భవిష్యత్తులో ఉద్యోగ కల్పనకు ఎలాంటి సందేహం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తోందని, నిరుద్యోగ యువత కష్టపడి చదివి ఉద్యోగాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ నియామక ప్రక్రియలో ఎక్కడా అవినీతికి తావు లేదని స్పష్టం చేశారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సూచనలు చేస్తూ,...కేవలం జీతం కోసమే కాకుండా దేశం, సమాజ సేవకు అంకితభావంతో పనిచేయాలని కోరారు. "వికసిత భారత్ :2047" లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని, ఆ లక్ష్య సాధనలో కొత్త ఉద్యోగులు నిరంతర భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. ఉద్యోగం సాధించడమే కాకుండా ఉపాధి సృష్టికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రధాన మంత్రి సంకల్పానికి అనుగుణంగా రోజ్‌గార్ మేళా కార్యక్రమం కార్యరూపంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో 61 వేల మంది కొత్తగా నియమితులైన ఉద్యోగులకు నియామక పత్రాలు అందించేందుకు 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించగా, హైదరాబాద్‌లోని నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీలో (ఎన్ఐఎస్ఎ) లో మొత్తం 238 మంది అభ్యర్థులు నియామక పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా రోజ్‌గార్ మేళాలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమానికి ముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారు

- అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలి
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా
- జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవ రి 24):** సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వికారాబాద్ కొత్తగాడి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ - కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారని, ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కేవలం ప్రతిభ మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు."విద్య అనేది మీరు ధరించే అత్యంత శక్తివంతమైన ఆభరణం మరియు ఆయుధం. అది మీ భవిష్యత్తును మార్చడమే కాకుండా సమాజంలో మీకు గౌరవప్రదమైన స్థానాన్ని కల్పిస్తుంది" అని ఆమె తెలిపారు. ప్రతి బాలిక తనకు తాను ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా అధిగమిస్తూ విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. బాలికలు తమపై తాము నమ్మకం పెంచుకోవాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా వెనకడుగు వేయకుండా ముందుకు సాగాలని సూచించారు.అదేవిధంగా బాలికల రక్షణ మరియు భద్రత అంశాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అన్యాయం జరిగినప్పుడు భయపడి మౌనంగా ఉండటం నేరస్తులకు మరింత ధైర్యాన్ని ఇస్తుందని, కాబట్టి ప్రతి బాలిక తన గళాన్ని విప్పి ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ బాలికలు, మహిళల భద్రత కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. ఎలాంటి ఆపదలో ఉన్నా లేదా వేధింపులకు గురైన సందర్భాల్లో సంకోచించకుండా వెంటనే 100 డయల్ చేయాలని లేదా షీ టీమ్ వాట్సాప్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థినులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ అధికారులు మరియు కళాజాత బృందం వారు తమ ఆటపాటలు, ప్రదర్శనల ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళా భద్రతకు సంబంధించిన చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై విద్యార్థినులకు ఎంతో ఆకట్టుకునే విధంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సరోజా,ఎహెచ్‌టియు ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎం.వి.ఎఫ్ ఫౌండేషన్ అధికారులు, జిల్లా షీ టీమ్ సిబ్బంది, కళాజాత బృందం అధికారులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు దేవాలయాలు నిలయాలు

▶▶ నిర్మాణంలో ఉన్న రామాలయాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి ▶▶ ఆలయాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని నిర్వాహకులకు భరోసా ▶▶ సుంకిరెడ్డిని సత్కరించిన గ్రామ సర్పంచ్ గజ్జ స్వాతిసత్యంగౌడ్, నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 24): సమాజంలో భక్తిభావాలు, ఆధ్యాత్మికత, శాంతి, సామరస్యాలు పెంపొందించేందుకు దేవాలయాలు నిలయాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. భావితరాలకు దైవభక్తిని అందించేలా రామాలయాన్ని నిర్మించుకోవడం పట్ల సుద్ధపల్లి గ్రామస్థులను ఆయన అభినందించారు. మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయాన్ని గ్రామస్థుల కోరికమేరకు శనివారం సుంకిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి పెండింగ్ పనుల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలలో ఆధ్యాత్మికతను, దైవ సంకల్పాన్ని , భక్తి భావాలను పెంపొందించేందుకు దేవాలయాల నిర్మాణాలు చరిత్రలో నిలిచివుంటాయన్నారు. ప్రజాహితం కొరకు చేపడుతున్న దైవ కార్యంలో తాను కూడ భాగస్వామినై ఆలయాభివృద్ధికి సంపూర్ణ సహకారమందిస్తామని హమీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోరిన వెంటనే రామాలన్ని సందర్శించిన సుంకిరెడ్డికి సుద్ధపల్లి సర్పంచ్ గజ్జ స్వాతిసత్యంగౌడ్, మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ, గ్రామనాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొప్పుల డౌలయ్య, మారోజు జగన్ చారి, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో గుర్తింపుఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 24) విద్యతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి గుర్తింపు లభించడంతోపాటు ఉన్నత స్థాయికి చేరుకుంటారనీ ఎంపీడీవో కుసుమ మాధురి అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ,ఇష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీడీవో పేర్కొన్నారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులను, వీర వనితలను ఆదర్శంగా తీసుకొని బాలికలు భావిభారత పౌరులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించి,సైబర్ క్రైమ్ వల్ల జరిగే నష్టాలను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థుల కోసంతయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించి మధ్యాహ్న భోజన కార్మికులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాండు,డిప్యూటీ తాసిల్దార్ వినోద్, ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయినీలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి జనసేన యూత్ సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 24) : మండల పరిదిలోని గడ్డమీదితాండ గ్రామ పంచాయతీ ఆర్లకుంటతాండాకు చెందిన జర్పుల మాన్సింగ్ గత కొంత కాలంగా లివర్ క్యాన్సర్‌తో బాదపడుతు ఇటివల మృతి చెందాడు. ఆర్లకుటతాండాకు చెందిన మాన్సింగ్ హైదరాబాద్‌లో ఆటో నడిపిస్తు జీవనం సాగిస్తుండగా గత కొంత కాలంగా లివర్ సంబందిత క్యాన్సర్‌తో బాదపడుతు ఇటివల మృతి చెందగా మృతుడు మాన్సింగ్‌కు బార్య సీతతో పాటు ఒక కూతురు, కుమారుడు ఉన్నరు. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన మాన్సింగ్ మృతితో అతని బార్య పిల్లలు ఇబ్బందులు ఎదుర్కోంటుండగా హారన్ రాజ్ సహకారంతో జనసేన యూత్ ఆద్వర్యంలో శనివారం మాన్సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాదిత కుటుంబాన్ని పరమార్శించి, వారకి మనోధైర్యాన్ని కల్పిస్తు 26వేల 200ల రూపాయలు మృతుని బార్య సీతకు అందజేశారు. ఈ సందర్బంగా జనసేన యూత్ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిదిలో ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు ప్రతి ఒక్కరు స్పందించి బాదిత కుటంబాలకు ఆర్థిక సాయం అందించినట్లైతే వారి కుటుంబాలకు కొంతైనా సహకారం అందించినవారం అవుతామన్నారు. మాన్సింగ్ కుటుంబానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జనసేన యూత్ అద్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన యూత్ సభ్యులు, నాయకులు, తాండా ప్రజలు, తదితరులు పాల్గోన్నారు.

# తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 24) : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ (తపస్) సంఘం 2026 క్యాలెండర్‌ను మండల ఎంఈవో రాందాస్, మండల సూపరింటెండ్ అజీమ్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తపస్ ఉపాధ్యాయ సంఘం ఎల్లవేళల ముందుంటుందని ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రావుల శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్, రాష్ట్ర మీడియా కో కన్వీనర్ సత్తారి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, కాంప్లెక్స్ కన్వీనర్‌లు వెంకటేష్, బాలరాజు, సీఆర్పీలు జగదీష్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం : సర్పంచ్ వినోద్ రాథోడ్



మహేశ్వరం ,మేజర్‌న్యూస్(జనవరి 24): పడమటి తండా గ్రామ పంచాయితిని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ వినోద్ రాథోడ్ అన్నారు. శనివారం గ్రామ పంచాయితి కార్యాల యంలో ఫించన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి గ్రామ పంచాయితిగా ఉన్న నాగారంలో ఫించన్ల అందజేసేవరని ,ఎన్నికల సమయంలో ఫించన్ల పడమటి తండాలో నే ఇప్పిస్తానని హామి ఇవ్వడం జరిగిందని ,హామి ప్రకారం మా గ్రామ పంచాయితిలోనే ఫించన్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. వృద్దులు, వికలాంగులు వితంతువులు నాగారం వెళ్ళిరావడం ఇబ్బందిగా ఉండడం వల్ల ఇక్కడనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

▶▶ కందుకూరు సీఐ కె.సీతారాం ▶▶ రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 24):రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ కె.సీతారాం అన్నారు. రోడ్డు సురక్ష అభియాన్ రహదారి భద్రత అభియాన్ కార్యక్రమంలో శనివారం మండలంలోని రాచులూరు గ్రామంలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ....మద్యం సేవించి నడపడం వల్ల చట్టపరమైన చర్యలు,శిక్షలు ఉంటాయని ప్రజలకు వివరించారు.కారు, మోటార్ సైకిల్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, రాంగ్‌రూట్‌లో వె ల్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్, అధికవేగం,ట్రిపుల్ రైడింగ్ చేయడంతో జరిగే తీవ్ర పరిమాణాలను వివరిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, జైలు శిక్ష పడే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులైతే కోర్టు శిక్షపడిన సందర్భంగా విధుల నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిర్గమల్ల సుమ లత కృష్ణ, ఉపసర్పంచ్ తిక్కల కృష్ణ, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామస్తులు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

★సర్పంచ్ మంద రమేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 24): గ్రామస్తులు కార్పోరేట్ ఆసుపత్రులు నిర్వహించే ఉచిత వైద్య శిభిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మంద రమేష్, ఉపసర్పంచ్ మట్ట శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. శనివారం కందు కూరు మండలం ధన్నారం గ్రామంలో కామినేని హస్పిటల్ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా శిభిరంలో కామినేని హస్పిటల్ వై ద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలు రోగాల భారిన పడకుండా ఆరో గ్యంపై శ్రద్ధ వహించాలన్నారు.గ్రామంలో శిభిరానికి విశేషంగా తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుని సతీమణి భౌతికకాయానికి మాజీ మంత్రి సబితారెడ్డి నివాళులు



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 24): కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బూచిరెడ్డి సుధాకర్‌రెడ్డి సతీమణి వేదావతి అకాలమరణం పొందారు. శనివారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మీర్‌ఖాన్ పేట్‌కు చే రుకొని వేదవతి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నివాళ్లు అర్పించిన వారిలో సర్పంచ్ ఆలూరి నరేష్, మాజీ సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతిచంద్రశేఖర్,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి,సింగిల్ విండో మాజీ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహరెడ్డి,సర్పంచ్ మేఘనాథ్‌రెడ్డి,సబితమ్మ సోషల్ మీడియా కన్వీనర్ కాకి రవిందర్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ సత్తయ్య, ఉపసర్పంచ్ పంతం మల్లేష్ యాదవ్,జక్కుల నర్సింహ, కె.నర్సింహ, బాలకృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శివప్రసాద్ చారీ,యూత్ అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య...!

- గొంతు కోసి హత్యచేసిన దుండగులు
- అత్యాచారం చేసి హత్యచేశారనే అనుమానాలు
- పెద్దేముల్ మండలం రేగొండి అడవిలో ఘటన
- నిందితులకు త్వరలోనే పట్టుకుంటాం
- సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎస్ఐ శంకర్ వెల్లడి





**పెద్దేముల్, మేజర్‌న్యూస్ (జనవరి 24):** మహిళను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్యచేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగొండి గ్రామశివారులో జరిగింది.రూరల్ సీఐ.ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...పెద్దేముల్ మండలం రేగొండి గ్రామ శివారులో గుర్తుతెలియని మహిళ హత్యకు గురైందని స్థానికుల సమాచారం మేరకు పెద్దేముల్ ఎస్ఐ. శంకర్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. మృతురాలు వద్ద లభించిన ఆధార్ కార్డు ప్రకారం ఆమె యాలాల మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన లొంకల బంద్యమ్మగా గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం సీఐ ప్రవీణ్ కుమారెడ్డి ఎస్ఐ.శంకర్‌తో కలిసి సంఘటన స్థలానికి వెళ్ళి విచారణ చేపట్టారు. సంఘటన స్థలంలో అన్నంతో కూడి ఉన్న టిఫిన్బాక్స్ ఉండడంతో మృతురాలు అడ్డకూలీగా పనిచేసేదని గుర్తించారు. డాగ్స్క్వాడ్, క్లూసీంలను పిలిపించి విచారణ చేశారు. మృతురాలు భర్త కొన్ని సంవత్సరాల క్రితమే మృతి చెందడంతో ఆమె కూలీపనులు చేసుకుని జీవనం సాగించేది. ఆమెకు ఇద్దకు కూతుళ్ళు కాగా ఒక కూతురు కూడా మృతి చెందింది. ప్రస్తుతం ఒక కూతురు ఉంది. కూతురు భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేసు ఉన్నామని సీఐ తెలిపారు. పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

## భూ సర్వే-రీసర్వేతో శాశ్వత పరిష్కారం

- ఇది రైతు ప్రభుత్వం
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పూడూర్, మేజర్ న్యూస్,(జనవరి 24):**రైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకే భూభారతి,భూ సర్వే-రీసర్వే చేస్తున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి అనుబంధ గ్రామమైన పోతిరెడ్డి గూడా లో నిర్వహించిన భూ సర్వే-రీసర్వే కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వే తో రైతుల భూ హక్కులు,భద్రత పదిలంగా ఉంటాయని అన్నారు.ఏండ్ల నాటి భూ భూ సమస్యలు,కోట్ల చుట్టూ తిరిగిన పరిష్కారం కానీ భూములను భూభారతితో పరిష్కరించామని సూచించారు.ఇతర వ్యక్తుల నుండి రైతుల భూ రక్షణ కొరకే సర్వే చేపట్టామన్నారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసుచంద్ర, అసిస్టెంట్ డైరెక్టర్ భూ సర్వే - ల్యాండ్ రికార్డ్ అధికారి మధుసూదన్, ఎమ్మార్వో విజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ యాదవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్,ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, భూపతి రెడ్డి,నాయకులు షకీల్ రవి అమర్నాథ్ చిన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువును ఇష్టంతో చదవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**పరిగి, మేజర్ న్యూస్ (జనవరి 24).** విద్యను ఇష్టంగా చదవడంతోపాటు ఒక నిర్దేశాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థినిలకు సూచించారు. శనివారం పరిగి మండలం తుంకులగడ్డలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల లో మహిళా శిశు సంక్షేమ శాఖ వికారాబాద్ జిల్లా, మహిళా సాధికారత కేంద్రం బేటి బచావో బేటి పడావో ఆధ్వర్యంలో "జాతీయ బాలికా దినోత్సవం" వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు అధిగమించే విధంగా విద్యనభ్యసించాలన్నారు. వివిధ భాషల మీద పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. చదువుకున్న కళాశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మన కళ ఎప్పుడు గొప్పగా ఉండాలని అదేవిధంగా ఆత్మవిశ్వాసం నమ్మకంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు.

విద్యార్థినిలు మంచి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినిలు తమ ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకొని ప్రదర్శించడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. బాలికల మనుగడ, రక్షణ, అభివృద్ధి, భాగస్వామ్యంపై ఉపాధ్యాయులు విద్యార్థినిల్లో ఆత్మవిశ్వాసానికి పెంపొందించాలని సూచించారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని "ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం" అన్న నినాదంతో అందరూ ముందుకెళ్లాలన్నారు. లింగ









నిష్పత్తి సమానంగా ఉంటేనే సమాజం ముందుకెళు తుందని అన్నారు. విద్యార్థినీలు ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నతంగా చదువుకొని అన్ని రంగాల్లో ముందుకు రాణించాలని ఆయన తెలిపారు. వికారాబాద్ నుంచి విద్యార్థులు చదువులో గాని, క్రీడల్లో గాని వివిధ రంగాల్లో జిల్లా నుంచి జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ముందుండాలని కోరారు. జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి బి. కృష్ణవేణి మాట్లాడుతూ... అమ్మాయిలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అన్నింటిని ఎదుర్కొని అన్ని రంగాల్లో ముందుండాలని సంక్షేమ శాఖ తరపున మహిళలకు వృద్ధులకు బాలికలకు అందరికీ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్, బేటి బచావో, ఐసిపిఎస్, సఖి, బి ఆర్ బి లాంటి అన్ని విభాగాలు అందరికీ అండగా ఉంటాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన, వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ బహుమతులను అందజేశారు. అదేవిధంగా బేటి బచావో - బేటి పడావో గోడ ప్రతులను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుజాత, బిఆర్బి కోఆర్డినేటర్ కాంత రావు, డిసిపిఓ శ్రీకాంత్, ఇంచార్జ్ సిడిపిఓ భాగ్యమ్మ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ సర్పంచుల సన్మాన సభ

- ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 24):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికల్ ఫంక్షన్ హాల్‌లో బీసీ సర్పంచుల సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.... రాష్ట్రంలో బీసీ వర్గాలు జనాభాలో అధికంగా ఉన్నప్పటికీ, రాజకీయంగా, ఆర్థికంగా తగిన స్థాయిలో న్యాయం పొందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో ప్రజలతో నిత్యం మమేకమై పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న బీసీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.



అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయలని డమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి గుడ్డిగా ఎన్నికలకు వెళ్తున్నారని ఇది సమంజసం కాదని అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా బీసీలకు అనేక విధాలుగా నష్టపోతున్నాని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సన్మాన సభలో వికారాబాద్ జిల్లాకు చెందిన పలువురు బీసీ సర్పంచులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. సర్పంచులు తమ గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నుంచి వచ్చిన బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

## జిల్లాలో మంజూరై వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 24):** జిల్లాలో ఇప్పటికే మంజూరై వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి మండలాల ఎం పి డి ఓ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, అంగన్ వాడి బిల్డింగ్స్ గ్రామా సంఘం భవనాలు, మండల సమాఖ్య భవనాలు , గోడౌన్స్ , స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, వర్క్ షేడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలని అధికారులకు ఆదేశించారు. పనులు మంజూరై నిర్మాణ పనులను ప్రతి రోజు టార్గెట్ పెట్టుకొని నాణ్యత తో పూర్తి చేసి పురోగతి లోకి తీసుకురావాలని ఆదేశించారు.నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అధికారులకు ఆదేశించారు.గ్రామ సంఘం స్థాయిలో స్వయం




సహాయక సంఘాల ద్వార వసూలైన డబ్బులను దుర్వినియోగానికి పాల్పడిన గ్రామ సంఘ సహాయకులు, గ్రామ సంఘం పాలకవర్గం మరియు సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ , అడిషనల్ డి ఆర్ డి ఓ నర్సిములు,ఎం పి డి ఓ లు, ఎ ఇ లు, ఎ పి ఎం లు,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## 6వ వార్డులో రూ.3కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్( జనవరి 24):షాద్‌నగర్ మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని 6వ వార్డులో రూ. 3కోట్లతో వివిధ కాలనీల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా వార్డు పరిధిలోని ఆయా కాలనీలల్లో సూమారు 14 సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులను చేపట్టాం అని, గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని అరోపించారు. వచ్చే రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యాక్రమాలను విస్తృతం చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటు పడతామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌అలీఖాన్, మాజీ కౌన్సిలర్లు విజయేందర్‌రెడ్డి, శ్రీలత, నాయకులు శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

### ★పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 18)ః శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు. వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లాలోని పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితిపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...., జిల్లాలో నమోదైన పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా, బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా హత్యలు, దొంగతనాలు వంటి తీవ్రమైన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నాలజి) పూర్తిస్థాయిలో వినియోగించుకుని పక్కా ఆధారాలతో కోర్టులో చార్జ్ షీట్లు దాఖలు చేయాలని స్పష్టం చేశారు. కన్విక్షన్ రేటు (శిక్షల శాతం) పెంచడం ద్వారానే నేరస్తుల్లో భయం కలుగుతుందని, తద్వారా నేరాలను అదుపు చేయవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రజలు తమ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో మర్యాదగా ప్రవర్తించి, వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, అప్పుడే పోలీస్ వ్యవస్థపై సామాన్యులకు నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని, ప్రధాన కూడళ్లతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా సిసి టివి కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు. నేర నివారణలో సీసీ కెమెరాలు మూడవ కన్నులా పనిచేస్తాయని, వాటి నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ పట్ల ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, అపరిచిత లింకులు మరియు కాల్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల విక్రయదారులపై ఉక్కుపాదం మోపాలని, జిల్లాలో అక్రమ మద్యం రవాణాను పూర్తిగా అరికట్టాలని అధికారులను హెచ్చరించారు.

రాబోయే మునిసిపల్ ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులు ముందస్తుగా క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించాలని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి 'బ్లాక్ స్పాట్స్' గుర్తించి, అక్కడ హెచ్చరిక బోర్డులు మరియు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని రవాణా శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతి అధికారి క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా పనిచేస్తూ జిల్లాను నేరరహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్,డిటిసి డీఎస్పీ శ్రీనివాసులు, డిసిఆర్‌బి డీఎస్పీ,జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్,ఏఆర్ డీఎస్పీ వీరేష్, జిల్లా లోని ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్.ఐ లు,ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల వద్ద మౌళిక సదుపాయాలు

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్






రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 24) : రానున్న రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద మౌళిక సదుపాయాలను కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసం-సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లీ సోదరులు ఉపవాస దీక్ష ఉంటారని, ప్రార్థనలు చేసుకునేందుకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్, భద్రతపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టి సంక్షేమాధికారి నవీన్‌రెడ్డి, సైబరాబాద్ ఫ్యూచర్ సిటీ డీసీపీ, ఆర్డీవో సరిత, పోలీసు అధికారులు, విద్యుత్‌శాఖ అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులు, ముస్లీం మత పెద్దలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను లబ్ధి చేకూర్చాలి

### జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 24)ఃతెలంగాణ ఇన్ క్లూజివ్ లైవ్లీవుడ్ ప్రోగ్రామ్ కింద వికారాబాద్ జిల్లాలో ఎంపిక చేసిన కొడంగల్ మండలంలో గుర్తించిన 1204 కడు నిరుపేద కుటుంబాలకు ఇప్పటి వరకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధి చేకూర్చాలని సెర్ఫ్ సీ.ఈ.వో దివ్య తెలిపారు. లైవ్లీ వుడ్ ప్రోగ్రామ్ కు సంబంధించిన నారాయణపేట వికారాబాద్ జిల్లాల కలెక్టర్ల తో సెర్ఫ్ సీ.ఈ.వో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోనీ కొడంగల్ మండలంలో 1204 నిరుపేద కుటుంబాలలో ఇంకా కొందరికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లేవని వారికి ఆయా పథకాలను అమలు చేయాలని సీఈవో సూచించారు. వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. కొడంగల్ మండలంలో 18 గ్రామాల నుండి ఎంపిక చేసిన నిరుపేద కుటుంబ సభ్యులకు అవసరమైన పథకాలన్నింటినీ అమలు చేయిస్తామని సీ ఈ వో కు తెలిపారు. సత్వరం సంక్షేమ పథకాల అమలుకు తగిన చర్యలు తీసుకునేలా సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించేలా చూస్తామన్నారు. సేర్ఫ్ కు సంబంధించిన ఇతర కార్యక్రమాల అమలు పై వీసీ అనంతరం కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, నర్సింహులు,కో ఆర్డినేటర్ రవి,ఇ డి ఎం మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహం..

# లక్ష రూపాయలు

### జిల్లా సంక్షేమాధికారి శ్రీలత



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 24) : దివ్యాంగుల వివాహానికి లక్ష రూపాయల ప్రోత్సాహం ప్రభుత్వం అందజేయనున్నట్లు జిల్లా సంక్షేమా. దికారి శ్రీలత తెలిపారు. సాధారణ వ్యక్తి దివ్యాంగుడిని/దివ్యాంగురాలిని వివాహం చేసుకుంటే రూ. 1,00,000 నగదు ప్రోత్సాహక బహుంతిని వుధువు పేరిట మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. వధువు లేదా వరుడు కనీసం 40 శాతం దివ్యాంగత సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. వివాహం చట్టబద్ధంగా నమోదు చేసి ఉండాలని, వివాహం జరిగిన ఏడాది లోపు దరఖాస్తు సమర్పించాలని చెప్పారు. మెడికల్ బోర్డు జారీ చేసిన దివ్యాంగ అర్హత పత్రం, వివాహన నమోదు సర్టిఫికెట ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ జ్టిఇ౯ట://ఖజ్ఞ్చుఝ్ఝుఇ్చటట.ఛిజజ.జౌ౦.జీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిని వివరాల కోసం కొంగరకలాన్‌లోని జిల్లా దివ్యాంగుల కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని ఆమె కోరారు.

## నేటి నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో వార్షిక మహోత్సవముల జాతర

- ప్రత్యేక పూజ కార్యక్రమాలు
- అర్చకులు వెల్లడి



తాండూరు,మేజర్ న్యూస్ (జనవరి 24): తాండూరు పట్టణ సమీపంలోని అంతారం గ్రామం దగ్గర గల చంద్రగిరిలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు ఆదివారం నుండి వర్షిక మహోత్సవముల (జాతర)కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారులు శ్రీ వెంకట చార్ శుక్ర వార్,రాఘవ చార్,పురందర చార్ లు పేర్కొన్నారు.ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.నేడు 9:40 నిమిషాలకు శేష వాహనం, రేపు గురుడ వాహనం,కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.వచ్చే నెల ఒక్కటవ తేదీన కల్యాణోత్సవం,రథోత్సవం,అశ్వ వాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు అర్చకులు పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణం లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు తాండూరు టౌన్ తోపాటు, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు ఇందుకు సంబంధించి భక్తుల సౌకర్యార్థం అన్నీ ఏర్పాట్లు చేసినట్లు పూజారులు పేర్కొన్నారు.

## తాండూరులో ఐదుగురు పేకాట రాయుళ్ళు అరెస్ట్

- వారి నుండి నగదు, పేకాట ముక్కలు స్వాధీనం
- టౌన్ సీఐ సంతోష్ కుమార్ వెల్లడి



తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 24):తాండూరు లో పేకాట ఆడుతున్న ఐదుగురు పేకాట రాయుళ్లను టౌన్ పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు. పట్టణ సమీపంలో ని చెన్ గెస్ పూర్ రోడ్ మార్గంలో గల మధుర్ గ్యాస్ గోదాం ప్రాంతంలో శుక్రవారం వారం రాత్రి 12గంటల ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు.వారి నుండి నగదు, పేకాట ముక్కలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.వారి మీద కేసులు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## సాంస్కృతిక సేన నూతన కమిటీ ఎన్నిక



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 24): టీపీసీసీ సాంస్కృతిక బొంరాస్‌పేట్ మండల నూతన కమిటీని శనివారం జిల్లా అధ్యక్షుడు జెరుపుల, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు సమక్షంలో శనివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీహరిని ఎన్నుకున్నారు. కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, వెంకటయ్య, రాఘవేందర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపులు సీజ్



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 24): బొంరాస్‌పేట్ మండలంలోని మహంతీపూర్ గ్రామ శివారులో నిల్వ చేసిన ఇసుక డంపులను శనివారం ఆర్ఐ శిరీష సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. దాదాపు 21 ట్రాక్టర్ల ఇసుకను ఈ నెల 27న వేలం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పద్మావతి తెలిపారు.

## ప్రాణాల రక్షణే లక్ష్యం

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- హెల్మెట్, సీట్‌బెల్ట్‌తోనే సురక్షిత ప్రయాణం
- మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు: కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి
- రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 24): జీహెచ్ఎంసీ శామీర్‌పేట్ డివిజన్ కేంద్రంలోని శామీర్ పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయం వద్ద అరివ్?అలివ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనాథ్‌లను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి:

తదనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో స్థానికులతో ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహనాలు నడిపేటప్పుడు తమ జీవితం మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సోమిరెడ్డి, కట్టమైసమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ మ్యాకల మహేందర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలి



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 24): బీసీలు రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బొంరాస్‌పేట్ మండలంలోని బీసీ సర్పంచ్‌లను సన్మానించారు. బొంరాస్‌పేట్ సర్పంచ్ వీరేశలింగం, మెట్లకుంట సర్పంచ్ ఉమాదేవి నర్సిములుయాదవ్, జానకంపల్లి సర్పంచ్ వెంకటయ్య తదితరులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం కార్పోరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్, మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతిరెడ్డి



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 24): సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం బొంరాస్‌పేట్ మండలంలోని బురాన్‌పూర్, మేడిచెట్టు తండాలో ఉపాధిహామీ, కడా నిధులు రూ. 50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అన్నీ వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జయకృష్ణ, వెంకట్రాములుగౌడ్, మల్లికార్జున్, బలిజ మల్లేశ్, సంతోష్‌నాయక్, కిష్టప్ప, ప్రకాశ్‌గౌడ్, భీమయ్యగౌడ్, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సమస్యలపై జిల్లా అధికారులను కలిసిన సంఘ నాయకులు

★ వయోవృద్ధులసంక్షేమానికి సహకారం అందించాలని వినతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 24): వయోవృద్ధుల కోసం రాజ్యాంగం కల్పించిన సంక్షేమ పథకాలు, సౌకర్యాలు సమర్థవంతంగా అమల య్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారులను శనివారం సంప్రదించారు. ఈ సంద ర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్ట ర్ విజయేందర్ రెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి కరుణాకర్ రెడ్డి, స్త్రీ, శిశు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులకు అసోసియేషన్ డైరీలను బహు కరించారు. డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తోట రంగయ్య, జనరల్ సెక్రటరీ ఆళవందార్ వేణు మాధవ్ మాట్లా డుతూ, వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తమ అసోసియేషన్‌కు అవస రమైన స హాయ సహకారాలు అందించాలని జిల్లా అధికారులను కోరారు.ఈ కార్య క్రమంలో జాయింట్ సెక్రటరీ వి. ఇన్నా రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ పి. నర్సయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు యాది రెడ్డి, ఉపాధ్యక్షుడు కె. వెంకయ్య, కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి జిల్లా అధి కారులు సానుకూలంగా స్పందించాలని సంఘ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆపదలో ఉన్న సాటివారికి సాయం చేయడం మానవ ధర్మం

★ బాధిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేసిన యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 24): ఆపదలో ఉన్న సాటివారికి సాయం చేయడం మానవ ధర్మమని లక్ష్మాపూర్ యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ అన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్ 5వ వార్డుకు చెందిన ఎడమ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న క్యాతం మధు క్రిష్ణ శనివారం ఆమె నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఎడమ లక్ష్మి అత్యక్రియల నిమిత్తం రూ. 10,000 నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఎర్ర యాదయ్య, కొత్త మల్లేష్, సోన్నాయిల బాలపోచయ్య, నర్సింహా, వెంకటేష్, యువకులు కొత్త కుమార్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్టీసెల్ మాజీ అధ్యక్షుడు హరిలాల్‌నాయక్ కుమారుడి మృతి

★పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 24): మాడ్గుల మండలం కూభ్యతాండ గ్రామపంచాయతి పరిధిలోని బావోజీతాండకు చెందిన కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్ నాయక్ కుమారుడు శ్రీనాథ్‌నాయక్ (26) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందాడు. శ్రీనాథ్‌నాయక్ ఢిల్లీలో ఫిజియోథెరఫీ వైద్యవిద్య పూర్తి గత నెలరోజుల కిందటే వైద్యవృత్తిలో జాయిన్ కాగా అనారోగ్యం బారినపడి మృతిచెందడం స్థానికంగా విషాదం నింపింది. ఈ మేరకు శ్రీనాథ్‌నాయక్ మృతివిషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి శనివారం బావోజీతాండకు చేరుకొని శ్రీనాథ్‌నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హరిలాల్‌నాయక్‌ను ఓదార్చి మనోదైర్యం కల్పించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల కాంగ్రెస్ నాయకులు, లంబాడహక్కుల పోరాటసమితి నాయకులు నేనావత్ బాలునాయక్, జఠావత్ లాలునాయక్, నేనావత్ రాజునాయక్, జైపాల్, రవీందర్, రాజు తదితరులు శ్రీనాథ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నవతరం యూత్ అధ్యక్షులుగా తాళ్ల అఖిల్ కుమార్




కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 24): కందుకూరు మండల కేంద్రంలోని నవతరం యూత్ అధ్యక్షులుగా తాళ్ల అఖిల్‌కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా తల్లోజు వినోద్ చారీలను ఎన్నుకున్నారు.శనివారం యుత్ కమిటీ వార్షిక సమావేశంలో పూర్వ అధ్యక్షులు, సభ్యులు పాల్గొని నూతన అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ... నవతరం యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాళ్ల కార్తిక్, సౌడపు వెంకటేష్ గౌడ్, నిరంజన్,బొక్క దీక్షిత్ రెడ్డి, రఘుబాబు, మహేందర్‌రెడ్డి,రాజశేఖర్ గుప్తా, వెంకటేష్, శివగౌడ్,యూత్ సీనియర్లు సుధాకర్‌రెడ్డి,సతీష్, ఇలియాస్, శేఖర్, శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్,వంశీ రెడ్డి, జంగాచారీ, ప్రశాంత్ చారీ,ప్రభాకర్‌రెడ్డి,రవీందర్, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్, సందీప్,సాయికుమార్,శ్యామ్ బాబు, సంతోష్,ప్రశాంత్, హరీష్,మీర్‌సల్మాన్, ముఖీం, సల్మాన్ భూషి, శ్రీధర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వార మొబైల్ రికవరి




తలకొండపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 24) : మండల పరిదిలోని పడకల్ గ్రామానికి చెందిన సాయి రెడ్డి తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో సాయిరెడ్డికి చెందిన 30వేల రూపాయలు విలువ చేసే సెల్ ఫోన్ పడిపోవడం జరిగింది. బాదితుడు పోలీసుల సహకారంతో సీఈఐఆర్ పోర్టల్ వెబ్ సైట్‌లో మొబైల్‌కు సంభందించిన పూర్తి వివరాలు పొందపరచడంతో శనివరం సీఈఐఆర్ పోర్టల్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జాషువా సెల్ ఫోన్‌ను కనుకొని తలకొండపల్లి ఎస్సై శేఖర్ ద్వార బాదితుడు సాయిరెడ్డికి అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వార సెల్ పోన్‌ను రికవరి చేసి బాదితునికి అందజేసిన కానిస్టేబుల్ జాషువాను ఎస్సై శ్రీకాంత్ అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలకు రంగులు వేయించిన దాత




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ః ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం ఎంతో అవసరమని విశ్రాంత ఉద్యోగి, దాత కొత్తకాపు నర్సింహ్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఖానాపూర్ జిల్లా ఉన్నత పాఠశాలకు పెయింట్ వేయిస్తానని గతంలో హామీ ఇచ్చారు. హామీకి కట్టుబడి గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా దాత కొత్తకాపు నర్సింహ్మారెడ్డి పాఠశాలకు పెయింట్ వేయించారు. మునుముందు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని దాత వెల్లడించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన దాతను గ్రామస్తులు అభినందించారు.

## విద్యార్థులు క్రీడల్లో గుర్తింపు తెచ్చుకోవాలి : సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ః విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో గుర్తింపు తెచ్చుకోవాలని రావులపల్లి గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడ దుస్తువులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు క్రీడ దుస్తువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థుల చదువులకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఎంఈవో పురన్‌దాస్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూషఅంజన్‌కుమార్, ముడిమ్యాల పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు ఆశీర్వాదం, ఉపాధ్యాయులు లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్ కమల, మాజీ వార్డు సభ్యులు హన్మంత్‌రెడ్డి, గజ్జల యాదయ్య, నీరజకుమార్, పంచాయతీ కార్యదర్శి లింగం, గ్రామస్తులు ఉన్నారు.

## విద్యాభివృద్ధికి తమవంతు సహకారం : పూర్వ విద్యార్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ఃవిద్యాభివృద్ధికి ఎల్లప్పుడు తమవంతు సహకారం ఉంటుందని పీఏసీఎస్ మాజీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు, మౌలిక సధుపాయాలు, పాఠశాల గేట్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేవెళ్ల ప్రభుత్వ బాలుర పాఠశాల 1999 బ్యాచ్ 7వ తరగతి పూర్వ విద్యార్థులు దేవర వెంకట్‌రెడ్డి, బండారి చెన్నారెడ్డి, మువ్వ అమరేందర్‌యాదవ్, గడ్డం దయానంద్‌లు రూ.10లక్షలతో చేపట్టారు. శనివారం చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సమతారెడ్డి, పూర్వ విద్యార్థులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ సహాయ, సహకారాలు ఉంటాయని, ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించినందుకు పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు గుత్తి మల్లేష్, బండారి శ్రీకాంత్‌రెడ్డి, మల్గారి శ్రీకాంత్‌రెడ్డి, లియాకత్, వడ్ల అనంద్, బండారి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భీమయ్య, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## నాగిల్లలో బ్యాంకు ఏర్పాటుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 24): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంతో పాటు సమీప గ్రామాలు, తాండాల ప్రజల సౌకర్యార్థం నాగిల్లలో జాతీయ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని శనివారం గ్రామస్థులు, నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు విన్నపించినట్లు ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా నాగిల్ల, ఫిరోజ్‌నగర్, కొర్రతాండ, కాట్రగానితాండ, దొడ్లపహాడ్ తదితర గ్రామాల రైతులు, మహిళా గ్రూపుల సభ్యురాండ్లు, వ్యాపారులు స్థానికంగా బ్యాంకు సౌకర్యం లేక వ్యయప్రయాసలకోర్చి కొల్కులపల్లి, మాడ్గులకు వెళ్ళాల్సి వస్తున్నట్లు, దీనివల్ల రైతులు, మహిళలు, వ్యాపారులు సమయం వృధాతో పాటు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్‌కు వివరించడం జరిగిందని చెప్పారు. తమ వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రజల అవసరాలకు అనుగుణంగా నాగిల్లలో బ్యాంకు మంజూరుకు సహకరిస్తానని తెలిపారని సుభాష్ వివరించారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినవారిలో తనతో పాటు అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ యువజనసంఘాల అధ్యక్షులు బరిగెల రాములు, బిఆర్‌ఎస్ నాగిల్ల గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, మాజీ వార్డుసభ్యులు పులికంటి మహేష్ తదితరులు ఉన్నట్లు ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ సుభాష్ పేర్కొన్నారు.

## ఆర్కపల్లి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టై, బెల్ట్ అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 24): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు శనివారం స్థానిక 6వ వార్డుసభ్యురాలు సీత రాధమ్మప్రశాంత్ సహకారంతో టై, బెల్ట్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాస్క్ సీఓఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ తోలు రవీందర్, పాలకవర్గసభ్యులతో పాటు మండల విద్యాధికారి సర్దార్ నాయక్, ఎస్.ఐ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు సొంత ఖర్చులతో టై బెల్ట్ లు సమకూర్చిన వార్డుసభ్యురాలు సీత రాధమ్మప్రశాంత్‌ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు పాఠశాల పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్కపల్లి 1వ వార్డుసభ్యులు బండ శ్రీశైలం, 2వ వార్డుసభ్యులు మురుపోజు లక్ష్మణాచారి, 3వ వార్డుసభ్యురాలు మొగిల్ల ప్రేమలతబిక్కయ్య, 4వ వార్డుసభ్యులు షేక్ జానీ, 7వ వార్డుసభ్యులు సీత శివ, 8వ వార్డుసభ్యురాలు ఆదిమల్ల సుహాసిని శివ, 9వ వార్డుసభ్యులు యాచారపు అరవింద్‌గౌడ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండూరు లో గంజాయి అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్, రిమాండ్

▶▶ ఒక్కకిలో 08గ్రాముల గంజాయి స్వాధీనం ▶▶ టౌన్ సీఐ సంతోష్ కుమార్ వెల్లడి



తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 24)ఃతాండూరు పట్టణ సమీపంలో ని చెన్ గేష్ పూర్ రోడ్ మార్గంలో మధుర్ గ్యాస్ గోదాం దగ్గర శనివారం నాడు గంజాయి తో కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను తాండూరు టౌన్ పోలీస్ లు అరెస్ట్ చేశారు.ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ము తున్నట్లు నమ్మదగిన వ్యక్తులు సమాచారం ఇవ్వడం తో పోలీస్ లు అక్కడకు వెళ్లి వారిని అదు పులోకి తీసుకున్నారు.వారి నుండి ఒక్క కిలో ఎనిమిది గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు వ్యక్తులపై వివిధ సెక్షన్స్ కింద కేసులు నమోదు చేసి కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించినట్లు తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అన్నదానమే మహా ప్రసాదం

★ ఉద్దెమర్రిలో భక్తుల కడుపు నింపిన సేవ

★ శ్రీ విష్ణు శివాలయంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 24):** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దమర్రి గ్రామంలో గల శ్రీ విష్ణు శివాలయంలో శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కటికెల వైద్యనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యనాథ్ మాట్లాడుతూ.. అన్నదానం మహా ప్రసాదమని, అన్నదానం చేయడం ద్వారా అపారమైన పుణ్యం లభిస్తుందన్నారు. ఎన్ని దానాలు చేసినా కడుపు నింపే అన్నదానానికి ఏ దానమూ సరితూగదని పేర్కొన్నారు. సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన దాత కటికెల వైద్యనాథ్‌ను ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించారు. అలాగే ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులోనూ సహకారం అందించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, జగన్నాథం, పట్ట బాల్ నర్సింహా, నల్ల ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వీరేశం సేట్,గుర్రం బస్వరెడ్డి, రవీందర్ గౌడ్, ఆకుల నాగేష్, తునికి వెంకటేష్, లక్ష్మణ్, ప్రవీణ్ యాదవ్, జయాల పాండు తదితరులతో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం

★ విద్యార్థుల ఇబ్బందులకు కిసాన్ సెల్ స్పందన

★ వారం రోజుల్లో పూర్తి చేస్తామని హామీ



**మేడ్చల్, మేజర్ న్యూస్(జనవరి, 24):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సరిపడా మూత్రశాలలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. మూత్రశాలల వద్ద క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడడంతో పాటు కనీస వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన గ్రామంలోని కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రవల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన ఎర్రవల్లి రామకృష్ణారెడ్డి పాఠశాలకు వెళ్లి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్లంబర్లను పిలిపించి పరిశీలన చేయించగా, మరుగుదొడ్ల నిర్మాణానికి సుమారు రూ. లక్షా 50 వేల వ్యయం అవుతుందని అంచనా వచ్చినట్లు తెలిపారు. దాతల సహాయంతో వారం రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి వెంటనే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రవల్లి రామకృష్ణారెడ్డితో పాటు బండారి నరసింహ, ఎరుకలి గోపాల్, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక ఎన్నికలే లక్ష్యం

★ ఆర్‌ఓలకు సమగ్ర శిక్షణ: నోడల్ అధికారి సాంబ శివరావు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి?24):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను పటిష్టంగా అమలు చేయడానికి శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు (ఆర్‌ఓలు), అదనపు రిటర్నింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను ఎన్నికల నోడల్ అధికారి సాంబ శివరావు ఆధ్వర్యంలో, ట్రైనింగ్ మరియు మాన్‌పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి విజయ కుమారితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి సాంబ శివరావు మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహనతో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చిన్నపాటి లోపానికీ అవకాశం లేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. శిక్షణలో రిటర్నింగ్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)పై సవివరంగా అవగాహన కల్పించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన విధానం, పోటీ అభ్యర్థులకు సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్లు, బ్యాలెట్ పేపర్ల జారీ సమయంలో పాటించాల్సిన నిబంధనలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే పోలింగ్‌కు ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ పూర్తైన అనంతరం చేపట్టాల్సిన చర్యలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు, ఖర్చుల ఖాతాల నిర్వహణ విధానం, ఎన్నికల అనంతరం కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణపై కూడా పూర్తిస్థాయిలో శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు మురళీకృష్ణ, వేణు కుమార్, వెంకటేష్‌తో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు

★ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం

★ బీజేపీ మాజీ అధ్యక్షుడు విక్రం రెడ్డి

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామం 16వ వార్డులో బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ యూత్‌కు చెందిన సుమారు 30 మంది యువకులు బీజేపీ పార్టీ సిద్ధాంతాలు నచ్చి శనివారం పార్టీలో చేరారు.గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో శివాజీ యూత్ బృందం సభ్యులతో పాటు వివిధ యువజన సంఘాల నాయకులను బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి జిల్లా ఇంచార్జ్,మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి యువకులను పార్టీలోకి స్వాగతించి, బీజేపీ విధానాలు ప్రజల అభివృద్ధికే అంకితమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎల్లంపేట జగన్ గౌడ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శులు ప్రకాష్, పద్మారావు, రవీందర్ ముదిరాజ్, తలారి బాలకృష్ణ, ఉషాగారి బాబు, కురుమ ఆంజనేయులు, ప్రవీణ్, గణేష్, గిరిధరాచారి, నాగరాణి, బుమయ్య, వెంకట్ రెడ్డి, బాలయ్య, మల్లికార్జున్ బాబు తదితర నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తలారి బాలకృష్ణ మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు తప్పకుండా మద్దతు తెలుపుతారని ఆయన పేర్కొన్నారు.





## పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి

★ దోమ గ్రామ సర్పంచ్ మాలి శివ కుమార్ రెడ్డి





**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 24):** పాఠశాలలో సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ నిత్యం ఎల్లవేళలా కృషి చేస్తానని దోమ గ్రామ సర్పంచ్ మాలిశివ కుమార్ రెడ్డి తెలిపారు.దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకోని దగ్గర ఉండి మరి పాతది మంచి నీటి బోరుకు పూర్తిగా మరమత్తులు చేపిస్తానని హామి ఇచ్చారు.అనంతరం ఉపాధ్యాయ బృదం ఆధ్వర్యంలో దోమ గ్రామ సర్పంచ్ మాలి శివ కుమార్ రెడ్డికి ఉపసర్పంచ్ గొల్ల కవితకి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్,ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్,నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్,అధ్యాపకుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కొల్లూరి సుమిత మల్లేష్ ఆర్థిక సాయం....



**పరిగి. మేజర్ న్యూస్ (జనవరి 24)** పరిగి పట్టణ పరిధిలోని 16వ వార్డు లో అనారోగ్యం కారణంగా శనివారం మృతి చెందిన బుడ్డ సునీత మరణ వార్త విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ నాయకురాలు కొల్లూరి సుమిత మల్లేష్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా నిలవడం తమ కర్తవ్యమని తెలిపారు. బుడ్డ సునీత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు అనిల్, పవన్, గొల్ల రాములమ్మ, ఉప్పరి రమాదేవి, శ్రీవిద్య పాల్గొన్నారు.

# బాలాపూర్‌లో హిందూ శక్తి మహాప్రవాహం






-ధర్మరక్షణ సభలో కాషాయ సునామీ..

-"స్వదేశంస్వధర్మంస్వసంస్కృతి పరిరక్షణే మా సంకల్పం"

-హిందుత్వ బోధనకు దిక్సూచి... సమస్యలపై ఏకతాటిపై స్పందన

-బాలాపూర్ గణనాథుని ఆశీస్సులతో సభ విజయవంతం: శశిధర్



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 24):భాగ్యనగర చరిత్రలో మరో అధ్యాయంగా నిలిచేలా బాలాపూర్ గణేష్ చౌక్ వద్ద నిర్వహించిన ధర్మ రక్షణ సభ హిందూ సమాజ శక్తిని ఘనంగా ప్రతిబింబించింది. 1980వ సంవత్సరం నుంచి భాగ్యనగరంలో మొదలైన సామాజిక, సాంస్కృతిక సమస్యలపై గళమెత్తుతూ, పరిష్కార మార్గాలపై చర్చించే వేదికగా ఈ సభ మారింది.జాగో భాగ్యనగర్ గణేష్ సమితి, గణేష్ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు దాదాపు పది వేల మందికి పైగా హాజరై, కాషాయ జెండాలతో గణేష్ చౌక్‌ను కాషాయ కాంతులతో నింపారు.హైకోర్టు మార్గదర్శకాలకు కట్టుబడి సభ నిర్వహణలో హైకోర్టు ఇచ్చిన సూచనలను సంపూర్ణంగా పాటిస్తూ, ప్రజాప్రతినిధులను వేదికపై ప్రసంగాలకు ఆహ్వానించకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇది చట్టం పట్ల గౌరవానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ధర్మ రక్ష సభకు ఎందరో వక్తలు, స్వామీజీలు ప్రజా ప్రతినిధులు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిబ్బంది, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి, మరి ఎందరో కుల సంఘాల పెద్దలు, బాలపూర్ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గణేష్ సేన నిబంధనల్లో ధర్మ రక్షణ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు హిందుత్వాన్ని ఎన్నో విధాలుగా బోధన చేశారు.హిందుత్వ బోధనకు దిక్సూచి

చిలుకూరు బాలాజీ ఆలయ గర్భగుడి పండితులు సభలో మాట్లాడుతూ.. హిందుత్వం అనేది కేవలం భావోద్వేగం కాదు, జీవన విధానమని వివరించారు. ధర్మం, సంస్కృతి, దేశభక్తి మిళితమై ఉన్న జీవన తత్వమే హిందుత్వమని కాషాయ మిత్రులకు వివిధ కోణాల్లో అవగాహన కల్పించారు.సమస్యలపై ఏకతాటిపై స్పందన అందరికీ రావాలని అన్నారు.

ఈ సభ కేవలం నినాదాలకే పరిమితం కాదని, సమాజాన్ని తాకుతున్న సమస్యలపై కలిసికట్టుగా నిలబడే సంకల్ప వేదికగా మారిందని పండితులు పేర్కొన్నారు. ప్రతి ఇంటి గడప దాటుతున్న సమస్యలను గుర్తించి, చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కారాల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని వారు కొన్ని ఉదాహరణలతో హిందుత్వ మిత్రులకు పిలుపునిచ్చారు. ధర్మ రక్ష సభకు ముఖ్య అతిథిపతిగా పంజాబ్ పీఠాధిపతి గిరిధర్ స్వామీజీ మాట్లాడుతూ..భారత రాజ్యాంగ ఆమోదం, దేశ చరిత్రలోని కీలక ఘట్టాలను గుర్తు చేస్తూ, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని సభలో పలువురు వక్తలు స్పందనను అనేక కోణాలలో కాషాయం బంధుత్వాన్నికీ వివరించారు. ధర్మం, రాజ్యాంగం పరస్పర విరుద్ధాలు కావని, ఒకదానికొకటి పూరకాలని వ్యాఖ్యానించారు. ఈ సభా వేదికలో దేశానికి రాష్ట్రానికి ధర్మ రక్షణ సభ నుంచి నివేదిక పంపడం జరిగిందని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిధర్ పేర్కొన్నారు.

ఈ నెల 24వ తేదీని వందేమాతరం గీత ఆమోద దినంగా పరిగణించాలని సభలో ప్రతిపాదన చేయడం విశేషంగా నిలిచిందినీ తెలిపారు. బాలాపూర్ గణనాథుని ఆశీస్సులతో సభ విజయవంతం కావడం హిందుత్వ కాషాయ దళాలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

బాలాపూర్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో సభ విజయ వంతమైందినీ ఆయన పేర్కొన్నారు. ఈ ధర్మరక్షణ సభ గణనాథుని ఆశీస్సులతో హిందూ సమాజానికి దిశానిర్దేశం చేసే ప్రతీకగా నిలిచిందని నిర్వాహకులు కొనియాడారు. బాలాపూర్ లో జరిగిన ధర్మ రక్షణ సభ నుండి ఈ మార్పును జనం జనం ప్రభంజనంగా మారబోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి ధర్మరక్షణ సభ రోహింగులను బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వలస చొరబడుదారులను గుర్తించి వెంటనే పంపియాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బాలాపూర్ గ్రామస్తులు, ఎందరో వక్తలు, స్వామిజిలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాతో ధర్మ రక్షణ సభకు ఘన ర్యాలీ..

-జాగో భాగ్యనగర్.. -బాలాపూర్ ధర్మరక్షణ సభకు విశేష స్పందన -పార్టీలకతీతంగా గ్రామస్తుల ఐక్యతకు పిలుపు...

-బాలాపూర్ నుంచి ర్యాలీగా వెళ్లి సభలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 24):మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలో గల బాలాపూర్‌లో గణేష్ సేన ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ ధర్మరక్షణ సభ ఘనంగా జాతీయ జెండా చేతబట్టి ర్యాలీతో బయలుదేరారు. ఈ సందర్భంగా బాలాపూర్ నివాస ప్రాంతం నుంచి ర్యాలీగా వెళ్లి సభలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సభను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, బాలాపూర్ గ్రామస్తులందరూ ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో అఖిలపక్షంగా ఐక్యమై నిర్వహించిన సభ అని స్పష్టం చేశారు.శరణార్థులుగా వచ్చిన కొందరు అక్రమంగా నివసిస్తూ స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారని, అందుకే పార్టీలకతీతంగా ఈ ఉద్యమానికి రూపకల్పన జరిగిందని తెలిపారు. హిందూ బంధువులందరూ ఐక్యంగా ఉండి, రాజకీయాలకు అతీతంగా సమస్యపై చర్యలు తీసుకునేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన చట్టాలు తీసుకువచ్చి, అక్రమంగా నివసిస్తున్న వారిపై చర్యలు తీసుకొని వారిని వారి దేశాలకు పంపే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమస్య వల్ల కేవలం హిందువులే కాదు, ముస్లింలు కూడా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం ఎలా ప్రజల్లో వ్యాప్తి చెందిందో, అదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల గొంతుకగా ఈ ఉద్యమం మారాల్సిన అవసరం ఉందనిఅభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నలుమూలల నుంచి వచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని సభకు విశేష మద్దతు ప్రకటించారు.

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు ఎల్.ఎన్.రెడ్డి శుభాకాంక్షలు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 24):

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శనివారం కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి సత్కరించినట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యులు రవిచంద్ర పుట్టినరోజును పురస్కరించుకొని హైద్రాబాద్‌లో ఆయనను కలిసి పూలమాలలు , శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు ఎల్.ఎన్.రెడ్డి చెప్పారు. రవిచంద్రను సత్కరించినవారిలో తనతో పాటు కడ్తాల్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్, స్థానిక నాయకులు పర్వత కుమార్ యాదవ్, క్యామ సత్యనారాయణ తదితరులు ఉన్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి వివరించారు.



## పెట్రోల్ బంక్‌లో ఆగి ఉన్న డీసీఎంలో అంగన్వాడీ బియ్యం పట్టించుకోని అధికారులు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 24) పట్టణంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు లో అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే బియ్యం డీసీఎం లో నిల్వ ఉన్న అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని పలువురు తెలిపారు. తలకొండపల్లి మండలంలోని పలు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసేందుకు 34 క్వింటాళ్ల బియ్యం లోడ్ తో డిసిఎం వచ్చి ఆగి ఉందని వారు తెలిపారు. ఈనెల 20వ తేదీన స్టాక్ పాయింట్ నుండి బియ్యంతో బయలుదేరిన డీసీఎం అక్కడే ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని వారు వివరించారు. విషయం తెలుసుకున్న స్థానిక పాత్రికేయులు విషయాన్ని ఆమనగల్లు తహసిల్దార్ మమ్మద్ ఫయుం ఖాద్రి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఆయన విషయాన్ని స్టాక్ పాయింట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వివరణ కోరగా స్పందించిన వారు ఇతర వాహనాలలో బియ్యాన్ని తరలించారు.

## క్రీడాకారులు గెలుపోటములు ను సమానంగా స్వీకరించాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి






ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 24) క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అయ్యప్ప కొండ ఆవరణలోని మైదానంలో జబ్బు మహేష్ జ్ఞాపకార్థం, చలిచీమల సతీష్, కొమ్ము ప్రసాద్, నాగిళ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మున్సిపాలిటీ స్థాయి క్రికెట్ లీగ్ పోటీలను తిలకించేందుకు విచ్చేసిన ఆయన ఫైనల్లో తలపడె ఇరుజట్లను అభినందించి పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోలి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు, యువత క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో దుడ్డు ఆంజనేయులు యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, అంజీ నాయక్, ఒగ్గు మహేష్, వడ్డే రాజు, రంజిత్, సుమన్ నాయక్, పూసల భాస్కర్, జంతుక కిరణ్, రమేష్, మహేందర్ గౌడ్, గబ్బర్ యాదవ్, గుజ్జరి గోపి, గణేష్, శివ, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం తోనే రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యం : ఏవో పెద్ది శ్రీనివాస్ గౌడ్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 24) ప్రకృతి వ్యవసాయం తోనే రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యమని మండల వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై పోలేపల్లి, కొత్త కుంట తండా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సునిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో కషాయాలు, సేంద్రీయ ఎరువుల వినియోగం, భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలేపల్లి సర్పంచ్ జంతుక వెంకటయ్య, కొత్త కుంట సర్పంచ్ పత్యా నాయక్, ఏఈఓ ప్రభావతి, రైతులు పాల్గొన్నారు.

## పది రోజుల నీటి కష్టానికి ముగింపు -- రంగంలోకి మాజీ చైర్మన్ చంద్రారెడ్డి

**నాగారం ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం**



**కీసర,మేజర్ న్యూస్(జనవరి 24):** నాగారం ప్రభుత్వ పాఠశాలలో గత పది రోజులుగా బోరింగ్ మోటర్ చెడిపోవడంతో విద్యార్థులు త్రాగునీరు, మధ్యాహ్న భోజనం వంట అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం ఆలస్యం కావడంతో విషయం నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందగానే ఆయన వెంటనే స్పందించి మెకానిక్?ను పిలిపించి బోరింగ్ మోటర్‌కు అవసరమైన మరమ్మతులు చేయించి పునరుద్ధరించారు. దీంతో పాఠశాలలో త్రాగునీటి సమస్య పూర్తిగా తొలగి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఊరట పొందారు. అదేవిధంగా పాఠశాల గ్రంథాలయ గదిలో నీటి తడి కారణంగా పెచ్చులు ఊడిపోవడం, రంగులు వెలిసిపోవడం గమనించిన ఉపాధ్యాయులు మరమ్మతులు చేపట్టి తిరిగి రంగులు వేయించాలని కోరగా, బీజేపీ నాయకులు ఇందుకు కూడా సానుకూలంగా స్పందించి సహకరించేందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, జ్యోతి పాండే, ముద్ర గుణం శ్రీనివాస్, ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, ఉప్పులో జి. కృష్ణ చారి, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాల సమస్యల పరిష్కారంలో తక్షణ చర్యలు తీసుకున్న చంద్రారెడ్డి చొరవను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహించుకుంటాం

గోగ్యనాయక్ తాండ సర్పంచ్ భాస్కర్ నాయక్



**చౌడాపూర్,మేజర్ న్యూస్( జనవరి 24 ):** చౌడాపూర్ మండల పరిధిలోని గోగ్య నాయక్ తండాలో గ్రామ సర్పంచ్ భాస్కర్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజు గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాస్కర్ నాయక్,ఉపసర్పంచ్,వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధి గురించి చర్చించుకొని గ్రామాన్ని పలు విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించడానికి అందరం కలిసి కృషి చేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని గ్రామ సభలో నిర్ణయించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ...తాండ ఆడబిడ్డల అక్క చెల్లెల పెళ్లిళ్లకు తన వంతు సహాయంగా ప్రతి ఒక్కరి పెళ్లికి ఒక 1 క్వింటాల్ బియ్యం అదేవిధంగా 15 కేజీల ఆయిల్ అందిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది..

## ఘనంగా అంతారం మాజీ వార్డ్ సభ్యులు బిజే శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 24):** తాండూరు మండలం అంతారం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం దస్తగిరి పేట మాజీ వార్డ్ సభ్యులు బీజే శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గ్రామ సర్పంచ్ లక్ష్మి వెంకటయ్య,మాజీ సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జంగని లక్ష్మి వెంకటయ్య, మాజీ సర్పంచ్ వడ్డే శేఖర్,ముస్తఫా, వాసీమ్, ఆమేష్ ముదిరాజ్, రంజిత్, అమర్ గౌడ్, నరేష్, బత్తుల నాగరాజు, శివన్న, పాల్గొని జన్మదిన వేడుకలు తెలిపారు.

## బాలికల భద్రత-విద్యకు సమాజమే బాధ్యత : సీఐ ఆంజనేయులు

- **బేటీ బచావో్--బేటీ పడావోతో కీసరలో బాలికల దినోత్సవం**
- **విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**




**కీసర, మేజర్ న్యూస్(జనవరి,24):** జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఫర్ ఉమెన్ కళాశాల (ఘట్కేసర్) ఆధ్వర్యంలో శనివారం కీసరలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కీసర ప్రధాన చౌరస్తా నుంచి కీసర పోలీస్ స్టేషన్ వరకు 'బేటీ బచావో -- బేటీ పడావో' నినాదాలతో విద్యార్థినులు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. బాలికల విద్య, భద్రత, సమాన హక్కులు, సాధికారత అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ఈ ర్యాలీ కొనసాగింది. ర్యాలీ మార్గంలో స్థానికులు విద్యార్థినులను అభినందిస్తూ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ..."బాలికల విద్య, భద్రతకు సమాజం మొత్తం బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. 'బేటీ బచావో -- బేటీ పడావో' నినాదం మాటల్లో కాకుండా ప్రతి కుటుంబంలో ఆచరణలోకి రావాలి. బాలికలు నిర్భయంగా చదువుకొని తమ లక్ష్యాలను సాధించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.

**బాలిక దినోత్సవం -- సందేశాత్మక పిలుపు:**

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బాలికకు విద్య అందిస్తే కుటుంబానికి వెలుగు, సమాజానికి దిశ లభిస్తుందని, ఈరోజు చదువుతున్న బాలికే రేపటి నాయకురాలని, బాలిక భద్రత, గౌరవం కాపాడితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. బాలికలను బలహీనులుగా కాకుండా శక్తిమంతులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొని జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణకు యువతే దిశ

**కెపిఆర్ఎటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలకు ఛైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రశంస**




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 24):** డ్రగ్స్ రహిత తెలంగాణ సాధనలో యువత పాత్ర కీలకమని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న కెపిఆర్ఎటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ఆదర్శప్రాయమని కళాశాల ఛైర్మన్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సమాజ హితమే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో తెలంగాణ విద్యా సమతి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ



5కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న కెపిఆర్ఎటి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను శనివారం వైస్ ఛైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డితో కలిసి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు అంధకారంలోకి జారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌ను నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ ఉద్యమంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో విద్యార్థులు చురుకుగా భాగస్వామ్యం కావడం సమాజానికి స్పష్టమైన సందేశమని, ఇలాంటి కార్యక్రమాలు యువతలో అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. సామాజిక చైతన్యాన్ని పెంచడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్ట్రాటజీ డైరెక్టర్ కొమ్మూరి దివ్య శ్రీ, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ్ కాశ్యప్, సిఏఓ గుండ నాగరాజు, హెచ్ఓడిలు, డీన్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రఘు రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టిలలో మైనర్లతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఏఎస్పీ రాములు నాయక్....**





**పరిగి.మేజర్ న్యూస్ (జనవరి 24).** ఇటుక బట్టిలలో మైనర్లతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్పీ రాములు నాయక్ అన్నారు. శనివారం పరిగి సబ్ డివిజన్ కి సంబంధించిన ఇటుక బట్టి నడుపుతున యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చదువుకునే సమయంలో బాలబాలికలను పనులలో పెట్టుకోవడం నేరమన్నారు. పనులలో పెట్టుకున్నట్లయితే ఆపరేషన్ స్మైల్ లో భాగంగా జరుగుతున్న తనిఖీల్లలో పట్టుబడితే యజమానులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, ,కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సైలు, చైల్డ్ లైన్ మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈనెల 29 నుండి కడ్తాల్‌లో లక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

## ★వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఆలయకమిటి చైర్మన్, గ్రామసర్పంచ్, నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 24): కడ్తాల్ మండల కేంద్రంలో ప్రతియేటా వైభవంగా నిర్వహించే లక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 29న ప్రారంభమై ఫిబ్రవరి 3వరకు కొనసాగుతాయని ఆలయకమిటి చైర్మన్ , ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు బ్రహ్మోత్సవాలకు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్లు, కరపత్రాలను శనివారం దేవాలయ కమిటి చైర్మన్ పాలాది ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ రాయికంటి బిక్షపతిలు స్థానిక నాయకులు, ఉత్సవకమిటి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, ఉత్సవకమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు వెంకటేష్,, జాంగీర్ బాబా, మంకీ మహేష్, రవి నాయక్, చందోజి, సాయిరెడ్డి, సత్యం యాదవ్, పిప్పళ్ల రాజు,మలే మల్లేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, మూడ అశోక్, క్యామ రాజేష్, కంటేకార్ బాగిరథ్, గోసుల మల్లేష్, శ్రీను, రమేష్, బాలరాజు , సాయిలు, శ్రీను శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా అంతారం సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి ఎన్నిక



షాబాద్,మేజర్ న్యూస్ (జనవరి 24) షాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా అంతారం గ్రామ సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఈగ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... తనను విశ్వసించి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సర్పంచులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సర్పంచుల ఐక్యతతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు, నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**-మహిళల సాధికారతే ప్రభుత్వ ధ్యేయం -చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 24) రాష్ట్రంలో మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని షాబాద్ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల ఆర్థిక భద్రత, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఇప్పటివరకు ఎలాంటి ఆలస్యం జరగలేదని, భవిష్యత్తులో కూడ ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి. అన్వర్, డిప్యూటీ తహసీల్దార్ మధు, ఎంపీడీవో అపర్ణ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతు సేవాలల్ మహరాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించాలి...!

**- పిబ్రవరి 15 న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించండి - గిరిజన నాయకుడు ఆకాశ్ నాయక్..**





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:24): రాష్ట్రప్రభుత్వం కల్పించుకొని పైబ్రవరి 15 న శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించా లని ఆకాశ్ నాయక్ కోరారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల అరాధ్య దైవం సమాజసముస్కరణ, ధార్మిక నాయకుడైన. శ్రీ సంతు సేవా లాల్ జయంతి నీ ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని పిబ్రవ రి 15 న అధికారికంగా ప్రకటించా లని ఆకాశ్ నాయక్ కోరారు. సంత్ సెవాలాల్ కేవలం మా గిరిజనులకు కాకుండా మన భారతదేశం కు ధర్మానికి అనుగుణంగా అడుగులు వేస్తూ ముందుకు నదిపారని ఆయన అన్నారు. యావత్ భారత దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా చేశాడని ఆకాశ్ నాయక్ తెలిపారు. మన దేశంలో నీ అన్ని కులాల వారికి సేవాళాల్ మహరాజ్ యొక్క ఆధ్యాత్మిక, సామాజిక సేవా లను అందించారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి శ్రీ సంత్ సేవాల్ జయంతి నీ పిబ్రవరీ 15 న నిర్వైంచాలని ఆకాశ్ నాయక్ కోరారు.

# ధర్మరక్షణకు పిలుపు...

**-మీర్‌పేట్ నుంచి బాలాపూర్‌కు గణేష్ ఉత్సవ సమితి ఘన ర్యాలీ**

**-మీర్‌పేట్ చౌరస్తా శివాలయం నుంచి బయలుదేరిన ర్యాలీ**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 24):మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాలాపూర్‌లో జరగనున్న ధర్మరక్షణ సభకు మద్దతుగా మీర్‌పేట్ చౌరస్తా శివాలయం నుంచి ఘనంగా ర్యాలీ ప్రారంభమైంది. భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందనను పొందింది.ఈ ర్యాలీలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు చిల్లంపల్లి రాజశేఖర్, మహేశ్వరం నియోజకవర్గ కో-కన్వీనర్ కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శులు, పల్లె జంగయ్య గౌడ్, బీజేపీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి పాల్గొని కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

అలాగే మాజీ ప్రజాప్రతినిధులు తీగల సాయి నాథ్ రెడ్డి, కీసర హరి నాథ్ రెడ్డి, కీసర కృష్ణ రెడ్డి, బెల్లంకొండ ప్రవీణ్, కుందనం లత శ్రీ, శ్యామ్ సుందర్, ముకేశ్ ముదిరాజ్, గోలి శ్రీనివాస్ రెడ్డి, సురేష్, విక్కీ సాగర్, వెంకటేష్, ప్రభాకర్, చారి, అనిల్, అరవింద్, వెంకన్న తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.అన్ని పార్టీలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు ఈ ర్యాలీలో పాల్గొని ధర్మరక్షణకు తమ మద్దతును తెలియజేశారు. కార్యక్రమం మొత్తం శాంతియుతంగా, క్రమబద్ధంగా సాగగ ధర్మం, ఐక్యత, సామాజిక సమన్వయం అనే సందేశాలు ప్రజల్లో ప్రతిధ్వనించాయనీ కొనియాడారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో తరగతుల నిర్వహణ ప్రిన్సిపల్ మాధవరావు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 24)ప్రతి కళాశాలలో డిజిటల్ ప్యానల్ బోర్డులు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో తరగతుల నిర్వహణ చేపడుతున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు చెప్పారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ ఆదేశానుసారం విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలోఈ సంవత్సరం జూన్ నుండి ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాల వివరాలను వారికి వివరించినట్లు తెలిపారు. ప్రభుత్వం కళాశాలలోని తరగతి గదులలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ చేస్తారని, ముఖ ఆధారిత అటెండెన్స్ ద్వారా విద్యార్థుల యొక్క హాజరు శాతాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ప్రతి కళాశాలలో డిజిటల్ ప్యానెల్ బోర్డులను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో తరగతుల నిర్వహణ చేపట్టినట్లు చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన సందేహాలకు సమాధానమిస్తూ నివృత్తి చేశారు. రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 24)ఆమనగల్లు పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంఘ సేవకుడు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము మాట్లాడుతూ చిన్నారులు బుద్ధిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాటన్ మిల్లు జిఎం సాయి బాబు, విద్యా పీఠం వక్త బ్రహ్మచారి, అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి విశ్వేశ్వర్, బావండ్ల అంజయ్య,విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

**- చందనవెల్లి గ్రామపంచాయతీ**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 24) షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో అమెజాన్ సంస్థ సహకారంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు అందరూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో ఉన్న లోటుపాట్లను పరిశీలించి, వాటికి అనుగుణంగా పనిచేయాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో చందన వెల్లి సర్పంచ్ నవనీత స్వామి గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, షాబాద్ మండల సర్పంచులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు భరోసా

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ఘట్‌కేసర్ రూరల్, మేజన్ న్యూస్ (జనవరి 24) :** పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం సొంతింటి కలను సాకారం చేస్తూ పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తోందని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేష్ తెలిపారు. ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటోందనడానికి ఇందిరమ్మ ఇండ్లే నిదర్శనమని అన్నారు. ఘట్?కేసర్? సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్?లో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని శనివారం కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోలేని పేద కుటుంబాలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన పేద కుటుంబాలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇకముందు ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పేదల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీల అమలులో రాజీ పడకుండా ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు, ఘట్?కేసర్? మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ కుమార్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు అంజన్ కుమార్ గౌడ్, బద్దం మల్లికార్జున రెడ్డి, ఎర్ర రాజు, నరేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్‌గుర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- జిన్‌గుర్తి గ్రామ సర్పంచ్ మడపతి చరణ్
- నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ మడపతి చరణ్



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 24):** జిన్‌గుర్తి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మడపతి చరణ్ అన్నారు. శనివారం నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ....... గ్రామ ప్రజలను భాగస్వామ్యులను చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. గ్రామీణ సంస్థ పంచాయతీరాజ్ అధికారులతో కలిసి వారి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలోని ప్రజలు, ప్రతిపక్ష నాయకుల సహకారం తీసుకుంటానని అన్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామంలోని పెద్దలు, నాయకుల సూచనలు, సలహాలు తీసుకుంటానని అన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనాన్ని పంచాయత్ రాజ్ ఏ ఈ నందిని రెడ్డితో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి యువత చేయూతనివ్వాలని, వార్డుల్లో ఉన్న సమస్యలు వెలికి తీసి నా దృష్టికి తీసుకురావాలని గ్రామ వార్డు సభ్యులకు సూచించారు. వార్డులోని సమస్యలను దశలవారీగా తీర్చడానికి ప్రభుత్వ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తానని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల మాజీ ఎంపిపి రామ్ లింగారెడ్డి, మాజీ సర్పంచ్ పట్లోళ్ల రత్నమ్మ, ఉప సర్పంచ్ పద్మమ్మ, పలువురు స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# గ్రామల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలకం

- శక్తి వంచన లేకుండా పనిచేయాలి
- రాజ్యసభ సభ్యులు,బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య





**పూడూర్, మేజర్ న్యూస్,(జనవరి 24):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లు కీలకమని రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మన్నెగూడ లో నూతనంగా గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్లకు శాలువా పూలమాలలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు సర్పంచ్లకు పెద్ద బాధ్యతలను ఇచ్చారని సూచించారు. శక్తి వంచన లేకుండా గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలని అన్నారు. నిర్మాణాత్మకమైన పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అరుణ్ కుమార్, రాష్ట్ర బీసీ సంఘం లిబ్రేషన్ టైగర్ ఫోర్స్ అధ్యక్షులు రాంగోపాల్,బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటదాస్,మాజీ ఎంపీపీ మల్లేశం,సర్పంచులు దయాకర్,రాఘవేందర్, మల్లమ్మ మల్లేశం,మంజుల శేఖర్ గౌడ్,మాజీ సర్పంచులు గోపాల్,వీరన్న ,బీసీ సంఘం అధ్యక్షులు శంకర్,కురుమ సంఘం అధ్యక్షులు భూపాల్ యాదవ్ ,ఉప సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బట్టీ విధానాన్ని విడనాడి, ఆలోచనాత్మక విధానాన్ని నూతన విద్యా విధానంలో ప్రవేశపెట్టడం జరుగుతోంది

- తెలంగాణ లెక్చరర్ల ఫోరం(టిఎల్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మురళి మనోహర్
- టిఎల్ఎఫ్ 2026 డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ





**వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 24):** బట్టీ విధానాన్ని విడనాడి, ఆలోచనాత్మక విధానాన్ని నూతన విద్యా విధానంలో ప్రవేశపెట్టడం జరుగుతోందని తెలంగాణ లెక్చరర్ల ఫోరం(టిఎల్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మురళి మనోహర్ తెలిపారు. శనివారం టిఎల్ఎఫ్ 2026 సంవత్సరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన విద్యా విదానం ద్వారా ప్రజల ఆలోచన,సృజనాత్మకత సన్నగిల్లి బానిసత్వంకు పరిమితమై, ఆలోచన,ఆచరణలకు దూరం కావడం జరిగిందని అన్నారు. పర భాషల పట్ల వ్యామోహం వీడి మాతృభాష పట్ల అభిమానాన్ని పెంచుకోవాలసిన అవసరం ఉందని అన్నారు. మాతృభాష లో విద్యను అభ్యసించినప్పుడే వ్యక్తి సంపూర్ణ వికాసం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి,చివరగా డైరీ,క్యాలండర్‌ల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ గౌరవ సలహాదారులు సోమన్న,టిజెఎసి మాజీ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్, టీ. ల్. ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిద్దెశ్వర్,టీ. ల్. ఎఫ్ రాష్ట్ర నేతలు నాగయ్య, యాదయ్య,జిల్లా సలహాదారులు రామచందర్,జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మహేష్, టీ.ల్.ఎఫ్ పట్టణ కమిటీ కార్యవర్గం, వివిధ కళాశాల ల యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎంఆర్





**పెద్దేముల్,మేజర్‌న్యూస్(జనవరి 24):** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళ సంఘం భవనంకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన గొట్టపల్లి, బండపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీఠ వేయ్యడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మహిళ సంఘలకు కొనుగోలు కేంద్రాలు కేటాయించడంతో మహిళ సంఘాలు బలోపేతం అవుతున్నాయని తెలిపారు. గొట్లపల్లి మెడల్ స్కూల్ లో హాస్టల్ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. బండపల్లి గ్రామానికి అడిగిన వెంబడే అంగన్వాడీ, డ్వాక్రా భవనం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నూతన సర్పంచ్ లు గెల్చిన నెలలోపే నియోజకవర్గంలో గ్రామలకు నిధులు కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం పంపిణీ చేయడం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదన్నారు. గ్రామాలలో నాణ్యమైన ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారా సింగ్, మర్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, గొట్లపల్లి గ్రామ సర్పంచ్ ఎండి సలాం, ఉపసర్పంచ్ చంద్రయ్య, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శారద,బండపల్లి సర్పంచ్ ప్రమిళ, ఉపసర్పంచ్ రవీందర్,వార్డ్ మెంబర్స్ తో పాటు పలు గ్రామల సర్పంచ్ లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.